ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -190 పేజీలు - 8 వెల - 03/- శనివారం18 అక్టోబర్ 2025

# భారీ సరెండర్

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

- ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు
- భారీగా ఆయుధాలు అప్పగింత
- వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సీఎం



# ఖనిజ సంపదపై అధ్యయనం



### మైనింగ్ లీజుల్లో వడ్డెరలకు 15 శాతం రిజర్వేషన్లు

- సీనరేజీ, ప్రీమియంలో 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయం
- రాష్ట్ర ఖనిజ సంపదపై పూర్తిస్థాయి అధ్యయనానికి సీఎం ఆదేశం
- గనుల తవ్వకాలపై శాటిలైట్, డ్రోన్లతో పటిష్ఠ నిఘా
- ఉచిత ఇసుక విధానం సామాన్యుడికి చేరేలా చూడాలని స్పష్టం
- పెండింగ్‌లో ఉన్న 6,500 మైనింగ్ దరఖాస్తులకు గ్రీన్ సిగ్నల్



**అమరావతి,,అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గానికి ఆర్థికంగా చేయూతనిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. మైనింగ్ లీజుల కేటాయింపులో వారికి 15 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన విధానాన్ని తక్షణమే రూపొందించాలని గనుల శాఖ అధికారులను ఆదేశించారు. సీనరేజీ, ప్రీమియం వంటి చెల్లింపుల్లో వారికి 50 శాతం రాయితీ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేసి, తదుపరి కేబినెట్ సమావేశంలో చర్చకు తీసుకురావాలని సూచించారు.

శుక్రవారం సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మిగతా 2లో...

# కార్పొరేట్ కి ధీటుగా ప్రభుత్వ స్కూళ్ళు

### ప్రభుత్వ బడుల్లో పాలు, అల్పాహారం

వచ్చే ఏడాది జూన్ నుంచి అమలు

- నర్సరీ నుంచి 4వ తరగతి వరకు పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలి
- ప్రణాళికలు సిద్ధం చేయండి : అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



**హైదరాబాద్ ,అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు, అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజనం అందించేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ నుంచి అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని కోరారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, మిగతాది 2లో...

# టీటీడీ ఈవోపై హైకోర్టు సీరియస్

- తిరుమల పరకామణి చోరీ కేసుపై హైకోర్టులో విచారణ
- కౌంటర్ దాఖలు చేయకపోవడంతో ఈవోపై ఆగ్రహం
- ఈ నెల 27న వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ ఈవోకు ఆదేశం



2లో.

# ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు



### వందరోజుల ప్రణాళిక అమలుపై సమీక్ష

### జాలర్లకు మేలు చేసే నిర్ణయాలపై పవన్ ఆరా

**అమరావతి,,అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.. మత్స్య సంపద పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యలపై శుక్రవారం) పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), విశాఖపట్నం శాస్త్రవేత్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.



# గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

### 26మంది కొత్త మంత్రుల ప్రమాణం

క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజాకు చోటు

**గాంధీనగరం,అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** గుజరాత్‌లో కేబినేట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ముఖ్యమంత్రి మినహా మిగతా మంత్రులంతా రాజీనామా చేయడంతో శుక్రవారం నూతన క్యాబినెట్ ఏర్పాటు అయింది. గాంధీ నగర్‌లో శుక్రవారంమిగతాది 2లో...


2లో.

# నేడు రాష్ట్ర బంద్

### 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ జేఏసీ పిలుపు

- సకల జనులు పాల్గొనాలి.. బీసీల ఆకాంక్ష ఢిల్లీకి వినిపించాలి
- అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక, ప్రజాసంఘాల మద్దతు

# ధాన్యం కొనుగోళ్లు 27 నుంచి


- 51 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం
- 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బు
- రైస్ మిల్లర్లతో భేటీలో మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి,,అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ఈనెల 27 నుంచి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3,013 రైతు సేవా కేంద్రాలు, 2,061 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మొత్తం 10,700 మంది సిబ్బందితో ధాన్యం సేకరణకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. మిగతా 2లో...



# 'ఇండియా' అన్‌స్టాపుబుల్

కాంగ్రెస్ హయాంలో కుప్పలు, తెప్పలుగా నిరర్థక ఆస్తులు.. మోదీ


2లో.

# నేడు తెలంగాణ బంద్

## 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ జేఏసీ పిలుపు

హైదరాబాద్ **అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ శనివారం రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చింది. సకల జనులు ఈ బంద్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేసింది. బీసీల ఆకాంక్షలు ఢిల్లీకి వినిపించేలా నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ బంద్‌కు మద్దతునివ్వాలంటూ అన్ని రాజకీయ పార్టీలనూ బీసీ జేఏసీ ప్రతినిధులు కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రబంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలూ ఈ బంద్‌కు మద్దతును ప్రకటించాయి. బీసీ బిల్లును అడ్డుకుంటున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడితేనే మద్దతు ఇస్తామనీ, బంద్‌లో పాల్గొంటామని సీపీఐ(ఎం) స్పష్టం చేసింది. దానిలో భాగంగానే శుక్రవారం రాజ్‌భవన్ ముట్టడిని చేపట్టింది. బిల్లుకు అడ్డుపడుతున్న బీజేపీ కూడా ఈ బంద్‌కు మద్దతు ఇవ్వడం గమనార్హం. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు, గవర్నర్ వ్యవహారశైలికి నిరసనగా శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు ప్రకటించింది. రాష్ట్రబంద్ నేపథ్యంలో ప్రయివేటు పాఠశాలలు, కాలేజీ యాజమాన్యాలు స్వచ్ఛందంగా సెలవులు ప్రకటించాయి.
రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామంటూ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అందుకనుగుణంగా బీసీల రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఆర్నెల్లైనా కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదు. అయితే రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించి గవర్నర్‌కు పంపించింది. దాన్ని కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఆర్డినెన్స్‌పైనా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఆర్డినెన్స్‌పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసింది. ఆ జీవో ఆధారంగా రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఆ జీవోను సవాల్ చేస్తూ రెడ్డి జాగృతి హైకోర్టును ఆశ్రయించింది. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు జీవో నెంబర్ తొమ్మిదిపై స్టే విధించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోయాయి. హైకోర్టు స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్‌లీవ్ పిటిషన్ (ఎస్-ఎల్‌పీ)ని దాఖలు చేసింది.
అయితే సుప్రీంకోర్టు ఆ స్టేను సమర్థించింది. ఎస్-ఎల్‌పీని తిరస్కరించింది. ఈ నేపథ్యంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన రాష్ట్రబంద్‌కు ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్, బీజేపీ మద్దతు ఇస్తుండడంతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్నది ఎవరు?అనే ప్రశ్న అందరిలోనూ తలెత్తుతున్నది. రాష్ట్రబంద్ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకమా?, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకమా? లేదంటే కోర్టులకు వ్యతిరేకమా?అని బీసీ జేఏసీని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ద్వారా కులగణన చేపట్టి దాని ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని నిర్ణయించింది. అందులో భాగంగానే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ధర్నా చేపట్టింది. కేంద్రం ఆమోదించకపోవడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసింది. హైకోర్టు స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది.
బీసీలకు రిజర్వేషన్లను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నదని పలు రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు చెప్తున్నాయి. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలన్న బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి. లేదంటే పార్లమెంటులో బిల్లు ఆమోదించి రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లను చేరిస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందని బీసీ మేధావులు సూచిస్తున్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించిన బీజేపీ కేంద్రంలో మాత్రం ఆ పని చేయకుండా అడ్డుకుంటుండడం గమనార్హం. ఇప్పుడు బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బంతి కేంద్ర ప్రభుత్వంలో ఉన్నది. కేంద్రం ఆమోదిస్తేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి తీసుకెళ్లాలని పలు రాజకీయ పార్టీలు కోరుతున్నాయి.

# కార్పొరేట్ కి ధీటుగా ప్రభుత్వ స్కూళ్ళు

(మొదటి పేజి తరువాయి)
సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను కోరారు. తొలి దశలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌పై దృష్టిసారించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలని చెప్పారు. ఆటస్థలం, అవసరమైన తరగతి గదులతో పాటు మంచి వాతావరణం ఉండేలా పాఠశాలలుం డాలని అన్నారు. ఇందుకు విద్యాశాఖ పరిధిలో ఉన్న స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. సరైన సౌకర్యాల్లేని పాఠశాలలను దగ్గరలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలానికి తరలించాలని కోరారు. నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు నూతన స్కూల్స్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని చెప్పారు.

# గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

(మొదటి పేజి తరువాయి)
26 మంది సభ్యుల కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నర్ వీరితో ప్రమాణం చేయించారు. వారిలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా కూడా ఉన్నారు. గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా గుజరాత్ మంత్రులందరూ తమ రాజీనామాలను సమర్పించారు. వ్యవస్థాగత, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యంతో రాష్ట్ర క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలనే ప్రణాళికలో భాగంగా ఈ రాజీనామా పక్రియ చోటుచేసుకున్నట్లు పార్టీ నేతలు మీడియాకు వెల్లడించారు. గుజరాత్ అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 182. నిబంధన ప్రకారం.. మంత్రుల సంఖ్య 27 వరకు ఉండొచ్చు. 1990లో రాజ్‌కోట్‌లో జన్మించిన రివాబా ఆత్మియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2016 ఏప్రిల్ 17న భారత క్రికెటర్ రవీంద్ర జడేజాను వివాహం చేసుకున్నారు. 2019లో భాజపాలో చేరారు. 2022 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. రాజ్‌పుత్ వర్గానికి చెందిన ఆమె కమలదళంలో చేరడానికి ముందు 2018లో కర్ణిసేన మహిళా విభాగానికి చీఫ్‌గా వ్యవహరించారు.

# భారీ సరెండర్

రాయపూర్, **అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**
:మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

# టీటీడీ ఈవోపై హైకోర్టు సీరియస్

**అమరావతి,,అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**
తిరుమల పరకామణిలో జరిగిన భారీ చోరీ కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యనిర్వహణాధికారి (ఈవో) వ్యక్తిగతంగా హాజరు కావాలని కఠిన ఆదేశాలు జారీ చేసింది.శుక్రవారం ఈ కేసు విచారణ సందర్భంగా, టీటీడీ అధికారుల తీరుపై న్యాయమూర్తి అసహనం ప్రదర్శించారు. కౌంటర్ దాఖలు చేయడంలో జాప్యంపై ప్రశ్నించారు. ఈ నెల 27న జరిగే తదుపరి విచారణకు ఈవో కచ్చితంగా హాజరుకావాలని, లేనిపక్షంలో రూ. 20 వేల జరిమానా విధించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని టీటీడీ తరపు న్యాయవాది కోరడంతో, కోర్టు ఈ విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది.కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ అధికారులు, ఇప్పటికే తిరుమల పరకామణిలోని కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తునకు సంబంధించిన ప్రాథమిక నివేదికను, సీజ్ చేసిన ఫైళ్లను శుక్రవారం కోర్టుకు సమర్పించారు.గతంలో రవికుమార్ అనే ఉద్యోగి పరకామణిలో భారీగా అవకతవకలకు పాల్పడినట్లు 2023లో ఆరోపణలు వచ్చాయి. అయితే, అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ అధికారులు ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరపకుండా లోకాయుక్త ద్వారా రాజీ కుదిర్చారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో న్యాయస్థానం ఈ కేసును సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతోంది.

# ధాన్యం కొనుగోళ్లు 27 నుంచి

**(మొదటి పేజి తరువాయి)** రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై చర్చించేందుకు శుక్రవారం ఆయన రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో విజయవాడలో సమావేశమయ్యారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ.. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 51 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్న ప్రభుత్వ లక్ష్య సాధన కోసం మిల్లర్లు పనిచేయాలని కోరారు. బ్యాంక్ గ్యారంటీలు 1:2 ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం 35బ్యాంకుల సేవలను ఉపయోగించుకోవచ్చని వివరించారు. ధాన్యం విక్రయించిన 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని వెల్లడించారు. కాగా, ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ.. గత ప్రభుత్వం పెట్టిన రూ.1,674 కోట్ల బకాయిలు, మిల్లర్లకు చెల్లించాల్సిన రూ.763 కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించిందని మంత్రి మనోహర్ గుర్తుచేశారు. రైతుల కోసం కలిసి పనిచేద్దామని మిల్లర్లకు పిలుపునిచ్చారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడంలో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి తోడుగా నిలవాలని కోరారు. ఈ సమావేశానికి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వల్లూరి సూర్యప్రకాశరావు, కోశాధికారి రంగయ్యనాయుడు, 26 జిల్లాల రైస్‌మిల్లర్స్ ప్రతినిధులు హాజరయ్యారు.

# ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు

(మొదటి పేజి తరువాయి)
ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై పవన్ కల్యాణ్ చర్చించారు. మత్స్యకారుల్లో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించడానికి గల అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు తమ సమస్యలని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి వందరోజుల ప్రణాళిక చేపట్టారు. ఈ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలని అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి



సారించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం, తదితర అంశాలపై విశాఖపట్నం సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. యన సూచనలను అమలు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌కి పవన్ కల్యాణ్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

--------------

# 'ఇండియా'అన్‌స్టాపుబుల్

న్యూఢిల్లీ,**అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**
కాంగ్రెస్ హయాంలో కుప్పతెప్పలుగా నిరర్థక ఆస్తులు (పేరుకుపోయేవని, బ్యాంకులకు వెళ్లాలంటేనే ప్రజలు భయపడే వారని, ప్రభుత్వ సబ్సిడీల నుంచి తప్పించుకునేందుకు రోజుకు 12 గంటలపాటు పెట్రోల్ బంక్‌లు కూడా మూసుండేవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో శుక్రవారం నాడు జరిగిన సదస్సులో 'అన్‌స్టాపుబుల్ ఇండియా' అనే థీమ్‌పై ప్రధాని మాట్లాడారు. ఈ సదస్సులో శ్రీలంక ప్రధానమంత్రి హరిణి అమరసూర్య, యూకే మాజీ ప్రధానమంత్రి రిషి సునాక్, ఆస్ట్రేలియా మాజీ ప్రధాని టోనీ అబాట్ సహా పలువురు ప్రస్తుత, మాజీ ప్రపంచ నేతలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, గతంలో ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిన నిరర్థక ఆస్తుల పరిస్థితిని అదుపు చేసేందుకు తాము కార్యచరణను చేపట్టామని, బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలు తెచ్చామని చెప్పారు. డిజిటల్ లావాదేవీల్లో ఇండియాను ఆర్థికంగా అత్యంత సమ్మిళిత దేశాల్లో ఒకటిగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాల్లో ఒకటని వివరించారు.'ఒకప్పుడు పేద ప్రజలు బ్యాంకులకు వెళ్లాలంటేనే భయపడేవారు. మేము బాధ్యతలు తీసుకునేంత వరకూ దేశ జనాభాలో సగం మందికి బ్యాంకు అకౌంట్లు కూడా లేవు. బ్యాంకింక్ వ్యవస్థను మేము ప్రజాస్వామ్యీకరించాం. మిషన్ మోడ్‌లో 50 కోట్లకు పైగా జన్ ధన్ అకౌంట్లను తెరిపించాం' అని అన్నారు.ఇది పండుగల సీజన్ అని ప్రధాని మోదీ పేర్కొంటూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి తరుణంలో 'అన్‌స్టాపబుల్ భారత్' పేరుతో ప్రపంచ సదస్సు ఏర్పాటు చేయడం సందర్భానికి తగినట్టుగా ఉందని, ఇండియా ఎక్కడా ఆగకుండా ముందుకు సాగే మూడ్‌లోనే ఉందని చెప్పారు. గత 11 ఏళ్లుగా ఇండియా ఎన్నో అవరోధాలు అధిగమించి ముందుకు వెళ్లిందని, ప్రపంచంలోని ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి నిలిచిందని చెప్పారు. ఇప్పుడు భారత్ సైలెంట్‌గా ఉండబోవడం లేదని, సర్జికల్ దాడులు, ఎయిర్‌స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబు ఇస్తోందని చెప్పారు. కొవిడ్ సమయంలో ఇండియా ఎలా గట్టెక్కుతుందని అంతా అనుకున్న దశలో ఆ ఆలోచన తప్పని రుజువు చేశామని చెప్పారు. సవాళ్లను ఎదుర్కొని, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలబడ్డామని అన్నారు. గత మూడేళ్లలో దేశ ఆర్థిక వృద్ధి యావరేజ్‌గా 7.8 శాతం ఉందని, రెండ్రోజుల క్రితమే ఎగుమతులు 7 శాతం పెరిగినట్టు మన ఎగుమతుల గణాంకాలకు బయటకు వచ్చాయని చెప్పారు. భారత్ వృద్ధి పెరుగుతోందని ఐఎంఎఫ్ ప్రశంసించిదని, మరుసటి రోజు గూగుల్ భారీ పెట్టుబడుల ప్రకటన చేసిందని తెలిపారు. ఇంధనం, సెమీ కంటెక్టర్ల రంగంలో భారీ పెట్టుబడులు పెడుతున్నారని చెప్పారు. యూకే ప్రధాని స్టార్మర్ అతిపెద్ద ప్రతినిధి బృందంతో ఇండియాకు వచ్చారని, ఇండియాలో అవకాశాలను ప్రపంచం గుర్తించిందని, బాధ్యత గల భాగస్వామిగా ప్రపంచం భారత్‌ను చూస్తోందని చెప్పారు.

# ఖనిజ సంపదపై అధ్యయనం

(మొదటి పేజి తరువాయి)
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడ్డెర్లకు లీజులు కేటాయించడమే కాకుండా, వారిని ఎంఎస్ఎంఈలుగా ప్రోత్సహించేలా ప్రస్తుత పాలసీలతో అనుసంధానం చేయాలని దిశానిర్దేశం చేశారు.వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపోందించాలని సీఎం స్పష్టం చేశారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు వారు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేందుకు కూడా ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని అన్నారు.
ఇక, ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను వినియోగించుకుని దుర్వినియోగం చేసే అవకాశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సీజన్ కోసం 66.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేశామని... ప్రస్తుతం అన్ని స్టాక్ పాయింట్లలోనూ 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ చిట్టచివరి వ్యక్తికీ ప్రయోజనం దక్కేలా ఇసుక లభ్యత జరగాలని అన్నారు. ఇసుక లోడింగ్ తో పాటు రవాణాకు అతితక్కువ వ్యయం అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక లభ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని అన్ని రూట్లలో పెట్టిన సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సీఎం సూచించారు. ఆర్టీజీఎస్ ద్వారా ఉచిత పంపిణీ విధానంపై పర్యవేక్షించాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని.. రూ.50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ.20-30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
శనివారం18 అక్టోబర్ 2025

# చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 17,(రిపబ్లిక్ న్యూస్)** నందవరం మండల కేంద్రంలోని ఇటీవల అనారోగ్యానికి గురైన టీడీపీ సీనియర్ నాయకుడు నాగరాజుగౌడ్ బెంగళూరు నందు ఆస్పత్రిలో చికిత్స పొంది స్వగృహం చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ పార్టీ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మరియు యువ నాయకుడు ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి నాగరాజ్ గౌడ్, పుష్పవతినీ పరామర్శించారు. చికిత్స పొందిన తీరు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే 11వ వార్డు వైఎస్ఆర్సిపి మెంబర్ చాంద్ తాత కుమారుడు తాహెర్ భాష ఇటీవల మంత్రాలయంలోని గోశాల వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు చికిత్స పొంది ఇంటికి రావడంతో విషయం తెలుసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ పార్టీ సభ్యుడు మాజీఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మరియు యువ నాయకుడు ఎర్రకోట రాజీవ్ రెడ్డి కలిసి వార్డు నెంబర్ చాంద్ తాత ఇంటికి వెళ్ళి పరామర్శించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర రైతు విభాగపు అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి, జెడ్పిటిసి నిఖిల్ చక్రవర్తి, వైఎస్ఆర్ సీపీ నాయకులు చుక్క మల్లేష్, లింగమూర్తి



,వంటేద్దుమల్లప్ప బుక్కిట్లాబసవరాజ్ గౌడ్,రంగముని, పంపయ్య , బుజ్జి బాబు,పల్లెగ్రామం సోమశంకర్ రెడ్డి, రాఘవరెడ్డి, రాజారెడ్డి, పెద్దకోత్తిలి పంచాయతీ సర్పంచ్ శివన్న,వెంకట్రామిరెడ్డి,రఘు, దస్తగిరి, చాంద్ తాత,శాంతిరాజ్, మచాపురం దానం ,వర్దరాజులు ,ఆదాము తదితరులు పాల్గొన్నారు

# నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

## -రాష్ట్ర ప్రజారోగ్య సాంకేతిక శాఖ చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 17)** ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని రాష్ట్ర ప్రజారోగ్య సాంకేతిక శాఖ చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న ప్రతి రూపాయి సమర్థంగా వినియోగించబడాలని ఆయన సూచించారు. శుక్రవారం ఆయన నగరపాలక సంస్థ పరిధిలో నిర్మాణంలో ఉన్న నూతన కార్యాలయ భవనం, అలాగే సుంకేసుల జలాశయం ఎస్ఎస్ ట్యాంకు పైప్‌లైన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల ప్రగతిపై సంబంధిత అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ, "ప్రజా ధనాన్ని వినియోగించే ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి. నిర్మాణంలో ఉపయోగించే సామగ్రి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలి. పనులు పూర్తయ్యాక మాత్రమే బిల్లులు ఆమోదించాలి," అని ఆదేశించారు. అలాగే, పైప్‌లైన్ పనులు మరియు నూతన కార్యాలయ భవనం నిర్మాణం నిర్ణయించిన గడువులోపే పూర్తి చేయాలని ఆయన సూచించారు. పనుల జాప్యానికి కారణాలను గుర్తించి, అవసరమైన సిబ్బందిని సమన్వయంతో పనిచేయించాలన్నారు. నగరంలోని తాగునీటి సరఫరా మెరుగుపరచడం, మురుగునీటి వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రజలకు శుభ్రమైన నీరు అందేలా చర్యలు తీసుకోవడం శాఖ ప్రాధాన్యమని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, సిబ్బంది మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# త్రాగునీటిని సమస్య ను పరిష్కరించేది ఎవరు...?

**సంబంధిత అధికారులు నిద్రావస్థలో ఉన్నారా...? -నెలల తరబడి కష్టాలు**

**-మరమ్మతులకు నోచుకోని త్రాగునీటి పైపు లైన్,**





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 17,(రిపబ్లిక్ న్యూస్)** మండలం, కడివెళ్ళ గ్రామంలో ఎస్ సి కాలనీకి తాగునీటిని అందించే పైపు డ్యామేజ్ అవ్వడంతో కాలనీకి నీరు లేకుండా పోయింది. పైపులకు డ్యామేజ్ ఏర్పడి 3 నెల లకు పైగా అయినప్పటికీ సంబంధిత అధికారులు కాలనీ ప్రజలను బట్టి.. త్రాగునీటిపై దృష్టిసారించికపోవడం, సమస్యను బట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన వారి అసమర్ధత అని ప్రజలు వాపోతున్నారు. సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించుచున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే విధంగా.. వారి పై అధికారులు దృష్టి పెట్టగలరని కాలనీవాసులు కోరుతున్నారు. డ్యామేజ్ అయినటువంటి పైపుకు వెంటనే మరమ్మతులు చేపట్టి మా కాలనీకి త్రాగునీరు అందించగలరని కాలనీవాసులు కోరుచున్నారు.

# చంద్రబాబు చరిత్రహీనుడు అవుతావు

## - ఎస్వీ మోహన్ రెడ్డి






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 17)** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే కుట్ర చేస్తున్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ద్రోహం చేస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మండిపడ్డారు. కర్నూలు నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్న విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సొత్తును బినామీలకు అప్పగించడానికి ప్రయత్నిస్తే ప్రజలు క్షమించరు. ప్రజల ఆరోగ్య హక్కు మీద రాజకీయాలు చేయడం చరిత్రలోనే నిందిత కార్యం అవుతుంది, అని తీవ్రంగా విమర్శించారు.

చంద్రబాబు కూటమి ప్రభుత్వం పిపిపి విధానం పేరుతో ప్రజల ఆస్తులపై దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తూ, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో 10 వేల కోట్ల రూపాయల విలువైన 12 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను బినామీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఎస్వీ మోహన్ రెడ్డి అన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలలు వైద్య విద్యను సామాన్యులకు అందుబాటులో ఉంచే కేంద్రమని, వాటిని ప్రైవేటు చేతుల్లోకి వెళ్లనివ్వకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు తమ భవిష్యత్తు కోసం, పేదల పిల్లల వైద్య విద్య హక్కు కోసం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలోనూ ప్రజల నుండి సంతకాలు సేకరించి, కోటి సంతకాలతో గవర్నర్ గారికి విజ్ఞప్తి సమర్పించి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాము, అని ఆయన తెలిపారు. ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాలంలో పేదల ఆరోగ్య భద్రత కోసం తీసుకొచ్చిన ఆరోగ్య శ్రీ వంటి పథకాలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిందని వ్యాఖ్యానించారు.

సభలో మాట్లాడిన రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పేద విద్యార్థులకు ఆశాకిరణాలు. వాటిని ప్రైవేటుపరం చేయాలనుకోవడం అంటే పేదల భవిష్యత్తును నాశనం చేయడమే," అన్నారు. అలాగే నగర అధ్యక్షుడు అహ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తామని తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ నేతలు, మహిళా విభాగ నాయకులు, వైఎస్ఆర్ సీపీఎల్ సభ్యులు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ట్రాలీలు మరియు వీల్ చైర్ విరాళం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 17)**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కీ.శే. రాజ వర్ధన్ రెడ్డి 47వ జయంతి సందర్భంగా కోడుమూరు శాసనసభ సభ్యులు బొగ్గుల దస్తగిరి విష్ణు సేన ఆధ్వర్యంలో ఆసుపత్రికి నాలుగు ట్రాలీలు మరియు ఒక వీల్ చైర్‌ను విరాళంగా అందజేశారు. అలాగే పేద రోగులకు బెడ్షీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా వైద్య సేవలకు తోడ్పడుతున్న విష్ణు సేన సిబ్బందికి మరియు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కి ఆసుపత్రి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్‌చార్జ్ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, హాస్పిటల్ హెచ్‌డీఎస్ కమిటీ సభ్యులు రామాంజనేయులు, టిడిపి కార్యకర్తలు, మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాయి గురురాజును కలిసిన హైకోర్టు పురుషోత్తం రెడ్డి



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 17,(రిపబ్లిక్ న్యూస్)**వ్యక్తిగత పనుల నిమిత్తం నందవరం కు విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు హై కోర్టు న్యాయవాది శ్రీ పురుషోత్తమ రెడ్డి , అలాగె నందవరం బిజెపి కార్యలయాన్ని కూడా సందర్శించారు. అనంతరం దేశాయ్ నెట్వర్క్ అదినేత బిజెపి నాయకులు శ్రీ గురురాజ్ దేశాయ్, పురుశోత్తమ రెడ్డి కి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మరియు మంత్రాలయం నియోజకవర్గంలో బిజెపి అభివృద్ధి గురించి మరియు బిజెపి కార్యకర్తల సమస్యల పరిష్కరం విషయాలు చర్చించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్ ఎల్ సి చైర్మన్, మాజి సర్పంచు రామన్న గౌడు, బిజెపి మాజీ ఎస్ సి మోర్చా అద్యక్షుడు కె శివ, దేశాయ్ యూత్ సభ్యులు మరియు బిజెపి కార్యాకర్తలు పాల్గొన్నారు.

# గడువు ముగిసేలోగా అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించండి

## ప్లానింగ్ కార్యదర్శులకు కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 17)** నగరంలో అనధికారిక లేఅవుట్లను ఈ నెల 23 లోపు క్రమబద్ధీకరించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ప్రజలను కోరారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు: అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకానికి విశేష స్పందన లభించిందని, రెండు విడతల్లో 1,180 దరఖాస్తులు అందుకున్నట్లు చెప్పారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే, దరఖాస్తులు వేగంగా ఇవ్వాలని ప్రజలకు కోరారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిసి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష్, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు

## -నెహ్రూ నగర్ కాలనీవాసులు





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 17,(రిపబ్లిక్ న్యూస్):**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ బివి మోహన్ రెడ్డి ముద్దుల తనయుడు ఎమ్మిగనూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బి వి జయా నాగేశ్వరరావు రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక 29వ వార్డ్ 90వ బూత్ ఇన్చార్జి పందికోన ఈరన్న ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ కాలనీ నెలకొన్న డ్రైనేజీలో పేరుకుపోయిన మురుగునీరును తొలగించి మురుగునీరు పోయే విధంగా చేయడం జరిగింది.. త్వరలోనే డ్రైనేజీ శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పడం జరిగింది.ఈ డ్రైనేజీలో మురుగునీరు తొలగించినందుకుగాను నెహ్రు నగర్ కాలనీవాసలంతా ఎమ్మిగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు డాక్టర్ బి వి.జయా నాగేశ్వర్ రెడ్డకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ఆడపిల్లల అభివృద్ధే దేశ ప్రగతికి సోపానం

## -డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి




**అనంతపురం వైద్యం, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** అంతర్జాతీయ బాలికల దినోత్సవ ,వారోత్సవం సందర్భంగా శుక్రవారం అనంతపురంలోని డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ఆవరణం నుండి డాక్టర్ ఈ బి దేవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ఈ బి దేవి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ కార్యక్రమం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికల దినోత్సవము సందర్భంగా వారం రోజుల పాటు ఈ నెల 11,నుంచి 18, వరకు ఆడపిల్లలను కాపాడండి అను నినాదంపై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనీ తెలిపారు. ఆడపిల్లలకు సమాజంలో తమకు తాను రక్షించుకోవాలని రక్షణ పద్ధతులు తెలిపారు. అలాగే ఆడపిల్లల విద్య, ఆరోగ్యం, భద్రత, సమానత్వం, వంటి హక్కులపై అవగాహన ఉండాలని తెలిపారు, నేటి సమాజములో బాలికలను కూడా బాలురతో అన్నింట సమానంగా చూడాలని ఎలాంటి లింగ వివక్షత చూపరాదని, బాలికలు,బాలుర తో పాటి అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ జయలక్ష్మి, కార్యాలయం ఏ ఓ గిరిజా మనోహర్ రావు,డెమో నాగరాజు,హెచ్ ఈ ఈ ఓ త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ లు గంగాధర్, విజయ భాస్కర్, వెంకటేష్, కిరణ్ మరియు వివిధ కళాశాల నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవకు మారుపేరు ఆర్యవైశ్యులు

## - మంత్రి టీజీ భరత్, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 17)**కల్లూరులో నిర్మించిన టీజీ లక్ష్మీవెంకటేష్ వాసవి భవన్ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ దంపతులు ప్రారంభించగా, శిలాఫలకాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ, "ఆర్యవైశ్యులంటే సేవకు మారుపేరు. ఎక్కడ విపత్కర పరిస్థితులు వచ్చినా ముందుగా స్పందించేది ఈ వర్గమే" అన్నారు.కర్నూలు అభివృద్ధిలో ప్రజల సహకారం అపారమని, ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనతో కర్నూలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. త్వరలో కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు.మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ, "ఆర్యవైశ్యులు తమ సంపాదనను సమాజానికే పంచుతారు. రాజ్యాధికారంలో ఉంటే ప్రజలకు మరింతగా సేవ చేసే అవకాశం ఉంటుంది" అన్నారు.తన కుమారుడు టీజీ భరత్ నేతృత్వంలో కర్నూలు పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్, చిలమకూరు రాజశేఖర్, ఇల్లూరు లక్ష్మయ్య, వాసవి సేవా ట్రస్ట్ వైస్ చైర్మన్ రామలింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు మంత్రి దంపతులు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు.

# ముంపు ప్రాంతాలకు కొత్త రోడ్ ప్రణాళిక

## రోడ్డు నిర్మాణం కోసం పరిశీలన -సత్యకుమార్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా..హరీష్ బాబు

**శ్రీ సత్య సాయి(తాడిమర్రి),అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ తాడిమర్రి మండలంలోని సీ.సీ. రేవు, మరిమేకలపల్లి గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల సమస్యపై తక్షణ స్పందించారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సిబిఆర్) ద్వారా ముంపు కారణంగా ప్రస్తుత రహదారి పూర్తిగా నిరుపయోగంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో సమాచారం అందిన వెంటనే మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆర్ అండ్ బి శాఖ, పులివెందుల బ్రాంచ్ కెనాల్ (పి.బి.సి) అధికారులకు కొత్త రహదారి నిర్మాణంపై సంయుక్త పరిశీలన నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్ అండ్ బి అధికారులు, పి బి సి ఇంజినీర్లు, నియోజకవర్గ ఇంచార్జ్



హరీష్ బాబు తదితరులు సంయుక్తంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి, కొత్త రహదారి వేయడానికి అనువైన ట్రాక్ , సైట్ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ముంపు కారణంగా ఈ ప్రాంత ప్రజలు చాలా కాలంగా వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంత్రి సత్యకుమార్ మార్గ దర్శకత్వంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి జరుగుతోందన్నారు. రోడ్ పనులు త్వరితగతిన ప్రారంభమై ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అనంతరం ఆయన ఆ ప్రాంత ప్రజలకు భరోసా ఇచ్చారన్నారు. సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తవగానే సీ.సీ. రేవు, మరిమేకలపల్లి ప్రజల రాకపోకల సమస్యలు శాశ్వతంగా తీరతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి.ఈ పుల్లంరావు, ఏ.ఈ.ఈ. మహాలక్ష్మి, పీబీసీ డి.ఈ. చంద్ర సురేష్, ఏ.ఈ.ఈ. హనీఫ్, బిజెపి నాయకులు సీసీ రేవ్ సోమశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, రమణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధిలో కార్యదర్శులే కీలకం

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**శ్రీ సత్య సాయి పుట్టపర్తి ,అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులే ఎంతో కీలకమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులకు కూటమి ప్రభుత్వం పదోన్నతి కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో గ్రామ కార్యదర్శులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. సమస్యల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలతో బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. ప్రతి పంచాయతీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే విధంగా కార్యదర్శులు పని చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం నిత్యం ప్రజల మధ్యన పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గ్రామాల్లో వీధిలైట్లు పారిశుధ్యం త్రాగునీరు అభివృద్ధి పనుల పై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు.
మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అందంగా తీర్చిదిద్దే విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ




తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం లేకుండా చూడాలని కోరారు. వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ లేకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.
డిపిఓ సమత మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి గ్రామ కార్యదర్శులే ఎంతో కీలక మన్నారు. ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత గ్రామ కార్యదర్శులపై ఉందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




**హౌసింగ్ పురోగతిపై పల్లె సింధూర రెడ్డి సమీక్ష**

పుట్టపర్తి నియోజకవర్గంలో గృహ నిర్మాణ పురోగతిపై మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి పల్లె సింధూర గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో అమలవుతున్న గృహ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని పల్లె సింధూర ఆదేశించారు. నియోజకవర్గంలోని మండలాల వారిగా అర్థంతరంగా నిలిచిపోయిన గృహాలు,పెండింగ్ బిల్లులు, ఇంకా నిర్మాణం చేపట్టని గృహాలు ఎన్ని ఉన్నాయో వివరాలు ఇవ్వాలని అధికారులను కోరారు. అనంతరం గత వైసిపి ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టని గృహాలు,ఖాళీగా ఉన్న ఇంటి స్థలాల వివరాలు ఇస్తే భవిష్యత్తులో అర్హులైన వారికి వాటిని కేటాయిస్తామని పల్లె సిందూర తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ వెంకటనారాయణ ఆరు మండలాల హౌసింగ్ ఏఈలు వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గించామని చెప్పుకోవడానికి ఇంత ఆర్భాటం అవసరమా

## మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 17)**

దేశ ప్రజలపై ఎనిమిదేళ్లుగా జీఎస్టీ పేరుతో పన్నుల భారం మోపి ఇప్పుడు తగ్గించామని ఆర్భాటం చేయడం అవసరమా అని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యుడు ఎం. సుధాకర్ బాబు ప్రశ్నించారు.
ప్రభుత్వ సభగా చెప్పుకున్న నిన్నటి సభ వాస్తవానికి రాజకీయ సభగా మారిందని, అధికార యంత్రాంగం ప్రజా సమస్యలు పక్కనబెట్టి సభ ఏర్పాట్లలో మునిగిపోయిందని ఆయన విమర్శించారు. విద్యార్థుల బస్సులను సభ కోసం వినియోగించడం దారుణమని, దాంతో ఒక విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ధనాన్ని వృథా చేస్తూ 500 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం సిగ్గుచేటు అని, మరణించిన విద్యార్థి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష మాట్లాడుతూ, "ప్రధానమంత్రి రాయలసీమకు ప్రాజెక్టులు, ప్యాకేజీలు ప్రకటిస్తారని ప్రజలు ఆశపడ్డారు. కానీ జీఎస్టీ




ప్రచారంతోనే సమావేశం ముగించారు. ఖర్చు చేసిన నిధులను రాయలసీమ అభివృద్ధికి కేటాయించి ఉండి ఉంటే ఎంతో ప్రయోజనం చేకూరేది" అన్నారు.
కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ, విద్యార్థి మరణం దళిత కుటుంబానికి తీవ్ర విషాదమని పేర్కొని, బాధిత కుటుంబానికి ?50 లక్షలు, రెండు ఎకరాల భూమి, ఒకరికి ఉద్యోగం కల్పించాలని నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లను డిమాండ్ చేశారు. తరువాత కాంగ్రెస్ నాయకులు మునగాలపాడు వెళ్లి మరణించిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దామోదరం రాధాకృష్ణ, బి. బతుకన్న, ఎన్సి. బజారన్న, మహేంద్ర నాయుడు, షేక్ ఖాజా హుస్సేన్, డివి సాంబశివుడు, ఖాద్రి పాషా, సయ్యద్ నవీద్, డబ్ల్యూ. సత్యరాజు, బి. సుబ్రహ్మణ్యం, ఏ. త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టపాసుల అక్రమ నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 17)**



దీపావళి సందర్భంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా టపాసులు నిల్వ ఉంచిన, విక్రయించిన వారిపై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్ల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ సబ్ డివిజన్లలో టపాసుల విక్రయ ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.ఎస్పీ విక్రయదారులకు సూచిస్తూ కేటాయించిన ప్రదేశాల్లోనే దుకాణాలు ఏర్పాటు చేయాలి. నీరు, ఇసుక, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలి.చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచరాదు.లైసెన్స్ కలిగిన వారే విక్రయాలు చేయాలి.అనుమతులు లేకుండా టపాసులు తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయించినా చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. అగ్నిమాపక, అంబులెన్స్ వాహనాలు టపాసుల దుకాణాల వద్ద సిద్ధంగా ఉంచేలా చూడాలని సూచించారు. దీపావళి పర్వదినం సజావుగా జరగేందుకు పోలీసు శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఎస్పీ ఆదేశించారు. ప్రమాదాలు నివారించేందుకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా అక్రమ విక్రయాలు లేదా ప్రమాదాలు కనిపిస్తే వెంటనే డయల్ 112/100 ద్వారా సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# సభను విజయవంతం చేసిన వారందరికీ టీడీపీ-జనసేన ధన్యవాదాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 17)**

కర్నూలు సమీపంలోని నన్నూరు టోల్‌ప్లాజా వద్ద రాగమయూరి ప్రాంగణంలో జరిగిన జీఎస్టీ మహాసభను ఘనవిజయవంతం చేసిన ప్రజలకు, కార్యకర్తలకు టీడీపీ, జనసేన నేతలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి టీజీ భరత్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి తదితరులు హాజరయ్యారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ, "జీఎస్టీ మహాసభ విజయం మాటల్లో చెప్పలేనిది. ప్రజలు భారీగా తరలివచ్చి సభను చరిత్రాత్మకంగా నిలిపారు. కర్నూలు ఖ్యాతి ప్రధాని మోడీ పర్యటనతో దేశమంతా వ్యాపించింది. కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించిన కలెక్టర్, ఎస్పీ, అధికారులు, మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు" అన్నారు.
జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ, "కేంద్ర, రాష్ట్ర నేతలు ఒకే వేదికపై నిలిచిన సభతో కర్నూలు రూపురేఖలు మారబోతున్నాయి. ఓర్వకల్లు ప్రాంతంలో రూ.13,500 కోట్ల పెట్టుబడులకు శంకుస్థాపనలు జరిగాయి. కర్నూలు ఇండస్ట్రియల్ హబ్‌గా ఎదుగుతుంది" అన్నారు.
ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ, సభలో




ప్రకటించిన పెట్టుబడులు, డ్రోన్ హబ్, పరిశ్రమలతో కర్నూలు అభివృద్ధి వేగవంతమవుతుంది. వేలాది ఉద్యోగాలు సృష్టించబడతాయి అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, "జీఎస్టీ మహాసభతో కర్నూలు ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. 13,700 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి లభించాయి. టీడీపీ%-%జనసేన కూటమి మాటలకే కాదు, చేతల్లో చూపించే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం" అన్నారు.
ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, మాజీ ఎంపీ నాగేశ్వరయాదవ్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా నీటిని చెరువులకు అందిస్తాం

## గత ప్రభుత్వం ఒక్క చెరువుకైనా నీరు ఇచ్చిందా

## వైసీపీని నిలదీసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**నియోజకవర్గంలో అవకాశమున్న చెరువులకు హంద్రీనీవా కాలువల ద్వారా నీరు అందిస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హామీ ఇచ్చారు.గత వైసీపీ ప్రభుత్వంలో హంద్రీనీవా ద్వారా ఒక్క చెరువుకైనా అదనంగా నీరు అందించారా అంటూ పరిటాల సునీత ప్రశ్నించారు. రాప్తాడు మండలం యర్రగుంట గ్రామం సమీపంలో హంద్రీ - నీవా నీటితో పొంగి పొర్లుతున్న చెక్ డ్యాంను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పండమేరు వాగు ద్వారా అనంతపురం చెరువుకు వెళ్తున్న సాగునీటిని పరిశీలించారు. వాగు మధ్యలో నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏమైనా ఉన్నాయా అన్నది ఆరా తీశారు. అలాగే ఎక్కడా నీటి వృథా కాకుండా చూడాలన్నారు. ఎక్కడైన నీటి వృథా జరుగుతోంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. అదేవిధంగా హంద్రీనీవా నీటిని కుప్పానికి తీసుకెళ్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని, అదే నిజమైతే ఇప్పుడు చెరువులకు నీళ్లు ఎలా వస్తున్నాయని నిలదీశారు. రైతులు ఎవరూ ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని, అనంతపురం జిల్లాకు పూర్తి స్థాయిలో నీరు ఇవ్వడంతోపాటు కింది ప్రాంతాలకు తీసుకెళ్తారన్నారు. ఇంకా ఎక్కువ చెరువులకు నీరు ఇవ్వాలని జలవనరుల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశామని త్వరలో వాటికి కూడా నీరు ఇస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
శనివారం18 అక్టోబర్ 2025

## నందిగామలో వైభవంగా లక్ష్మీ నారాయణ కళ్యాణ మహోత్సవం




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 17: (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని సీఎం రోడ్‌పై ఉన్న భగవాన్ సత్యసాయి సేవా సమితి భవనంలో శ్రీ లక్ష్మీ నారాయణ అష్టోత్తర శత కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



వేద పండితుల మంత్రోచ్చార ణల మధ్య సంప్రదాయబద్ధంగా మహోత్సవం ప్రారంభమైంది. విశేష పూజా కార్యక్రమాలు శ్రద్ధాభక్తులతో కొనసాగాయి. ఎమ్మెల్యే సౌమ్య పూజల్లో పాల్గొని, పండితుల ఆశీర్వచనా లను స్వీకరించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడు తూ, “ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల భావోద్వేగాలను, మార్పులను తీసుకువస్తాయి” అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, భక్తులు, స్థానిక ప్రజలు, సత్యసాయి సేవా సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిపరవశంలో మహోత్సవం విజయవంతంగా ముగిసింది.

## దీపావళి సందర్భంగా నిరుపేదలకు బియ్యం పంపిణీ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దీపావళి పండుగ ను పురస్కరించుకుని, నందిగామ సమీపంలోని గుర్రాలపేట వద్ద నివాసముండే బుడగ జంగాల నిరుపేద కుటుంబాలకు సహాయంగా బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్వర్గీయ పోలిశెట్టి సుధాకర్ ను స్మరించుకుంటూ, ఆయన సతీమణి పద్మావతి, కుమారు లు పోలిశెట్టి వెంకటరావు, ఉపేంద్ర, సురేష్ కలిసి సహకారం అందించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు పారేపల్లి సాయిబాబు సమన్వ యంతో, ఎస్సై అభిమన్యు చేతుల మీదుగా 25 నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరికీ 10 కేజీల చొప్పున సాంబమసూరి బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అభిమన్యు మాట్లాడుతూ, “నిరుపేదలు అయినా చదువు ద్వారా ఎదగవచ్చని, తల్లిదండ్రు లు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని, చదువుతో మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, ఉద్యోగా లలో స్థిరపడతారని” తెలిపారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు పారేపల్లి సాయిబాబు మాట్లాడు తూ, “ఇప్పటికే దసరా, దీపావళి సందర్భంగా మేము సుమారు 310 మందికి ఉచితంగా బియ్యం పంపిణీ చేశాం. ఇది సమాజం పట్ల మేము చేస్తున్న చిన్న సహకారం” అనితెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బతి జనార్ధనరావు, అమ్రాన్ బ్యాటరీ డిస్ట్రిబ్యూటర్ పూర్ణతదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఆత్మనూన్యతను విడనాడి లక్ష్యాన్ని నిర్దేశించు కోవాలి

## -జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ గుణదల గంగి రెద్దుల దిబ్బలోని సంక్షేమ వసతి గృహాలను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడాలి, జీవిత లక్ష్యాన్ని ఖచ్చితంగా నిర్ణయిం చుకోవాలి అన్నారు.
ప్రభుత్వం అందిస్తున్న సహాయం తో ఉన్నత శిఖరాలకు చేరు కోవడం సాధ్యమే అని వివరించారు. తాను కూడా చిన్నతనంలో వసతి గృహంలో ఉంటూ చదివిన అనుభవాన్ని పంచుకున్నారు. విద్యా లక్ష్య సాధనలో ఎదురయ్యే ప్రతిబంధ కాలను అధిగమించాలి అని హితవు పలికారు. ఇన్నోవేషన్ హబ్, స్టార్టప్‌లు, స్కిల్ డెవలప్‌మెంట్



వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.
**తనిఖీలలో పరిశీలించిన అంశాలు:**
అల్పాహారం (పెసరపప్పు పొంగలి, పుట్నాల చెట్నీ, కోడిగుడ్డు, మిల్లెట్ చిక్కీ) %-% సంతృప్తికరమని అభిప్రాయ పడ్డారు.
హాస్టల్ ఆరోగ్యం, పరిశుభ్రత, కిచెన్ షెడ్ నిర్వహణ తదితర అంశాలపై సూచనలు.
అవసరమైన మౌలిక వసతుల కొరతలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు.
**ముఖ్యంగా :**
పౌష్టికాహారం, కాచి చల్లార్చిన నీరు, పరిశుభ్రత వంటి అంశాల లో సాంకేతిక పద్ధతుల వినియోగం, ఆధునిక వసతుల ఏర్పాటులపై కలెక్టర్ దృష్టి సారించారు.
వసతి గృహాల్లోని ఇనుప కంచె, లివింగ్ రూమ్, కిచెన్ షెడ్ వంటి వసతులపై అధికారుల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీ లించి తగిన చర్యలు తీసు కుంటామని కలెక్టర్ తెలిపారు.
**తనిఖీల్లో పాల్గొన్నవారు:**
వెనుకబడిన తరగతుల వసతి గృహ అధికారిణి ఎ. విజయ దుర్గ, సిబ్బంది ఎం. రాజశేఖర్, రెహమాన్, పి. రాజశేఖర్, సాంఘిక సంక్షేమ అధికారిణి ఎ. వనజా రమణి తదితరులు.

# నందిగామ న్యాయవాదుల నిరసన

## - అక్రమ కేసులు వెనక్కు తీసుకోవాలంటూ డిమాండ్

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 17: (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల పోలీసులచే నందిగామ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జున రావుపై నమోదైన అక్రమ కేసును తీవ్రంగా నిరసిస్తూ నందిగామ న్యాయ వాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ నిరసన కార్యక్రమం నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ ఆధ్వర్యంలోనిర్వహించబడింది.
ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, న్యాయవాదులపై తరచూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థకు తోడుగా పనిచేసే న్యాయవాదు లపై ఇటువంటి చర్యలు అన్యా యమని పేర్కొన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, బండి మల్లికార్జున రావుపై నమోదైన కేసును రద్దు చేయాలి అని వారు డిమాండ్ చేశారు.
ఈ నిరసనలో పాల్గొన్నవారు:
బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, సీనియర్ కౌన్సిల్ చావాలి సాంబశివరావు, ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, లైబ్రేరియన్ ఆజాద్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్



ఇన్‌చార్జ్ గూగులోతు రామారావు, కౌన్సిల్ మెంబర్స్ దారెల్లి అరుణ్ కుమార్, వేల్పుల కిషోర్, సీనియర్ న్యాయవాదులు కన్నెగంటి జీవరత్నం, మన్నెం నారాయణరావు, దాసరి వెంకట్రావు, పాలెపు వెంకట నరసింహారావు, ఈశ్వర ప్రగడ రంగారావు, పింగళి లక్ష్మీనరసిం హారావు, కొనకంచి శ్రీనివాస రావు, మంద వజ్రయ్య, షేక్ సైదా, నంద్రు శ్రీరామ్మూర్తి, దగ్గుపాటి కమలాకర్ రావు, ప్రభు జి, గుంజి వాసు, కోటా దేవదాస్, యర గొర్ల రామారావు, గింజుపల్లి రమేష్, గంటా నాగేశ్వరరావు, ఎక్కిరాల హనుమంతరావు,



కొండలరావు, ప్రదీప్, పవన్ కుమార్, ఉప్పులూరి జవహర్ బాబు, పంది ప్రకాష్, గుడిశ సుమన్, కొమ్మినేని మౌళేశ్వరరావు, కస్తాల నూతన్, వేదుల సుబ్రహ్మణ్యం, కర్ల నాగభూషణం, వేల్పుల ప్రభాకర్ రావు, మొగిలిచర్ల లక్ష్మీకాంతం, పైడాకుల కృష్ణ ప్రసాద్, ఎరగని వీరబాబు, బెజవాడ గోపి, నెలకుదిటి లక్ష్మీనారాయణ, తదితరులు.
అంతటితో ఆగకుండా, న్యాయవాదుల బృందం నందిగామ ఆర్డీవో ను కలిసి తమ ఆందోళన వివరించి, వినతిపత్రం సమర్పించారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి

# సభ్యురాలిగా పద్మావతి ఠాకూర్ ప్రమాణ స్వీకారం

## - జనసేన పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా పద్మావతి ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరై హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పాలకమండలి సభ్యులు తంబలపల్లి రమాదేవి, ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ మండలి సభ్యుడు రాజేష్, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ అమ్మిశెట్టి వాసు, మైలవరం నియోజకవర్గం ఇంచార్జి అక్కల గాంధీ, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఇంచార్జి బొలిశెట్టి వంశీకృష్ణ, ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బోలిశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, నగర జనసేన పార్టీ నేతలు కామళ్ళ సోమనాథం, బాడిత శంకర్ (సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్), కొప్పిరెడ్డి సూర్యనారాయణ మూర్తి (జోన్ కో కన్వీనర్), కార్పొరేటర్లు మహాదేవ అప్పాజీ, మరుపిల్ల రాజేష్, అత్తులూరి పెదబాబు, కృష్ణా పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ రావి సౌజన్య మరియు ఎన్టీఆర్ జిల్లా జనసేన కార్యకర్తలు, వీర మహిళలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అందరూ పద్మావతి ఠాకూర్ కు శుభాకాంక్షలు తెలియజేసి, ఆమె సేవలు దేవస్థాన అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

# జర్నలిస్టులపై దాడులు మానవత్వాన్ని దెబ్బతీసే చర్యలు

## -ఏపీఐజేఏ అధ్యక్షుడు యం.రాజా

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**
మాచర్ల,గుంటూరు జిల్లాలో బిగ్ టీవీ, ఐ న్యూస్ టీవీలకు చెందిన పాత్రికేయులు సాయి, నాగేశ్వర రావు, చైతన్య, వలిలపై జరిగిన దాడులను ఆంధ్రప్రదేశ్ ఇండిపెం డెంట్ జర్నలిస్టు అసోసియేషన్ (APIJA) అధ్యక్షుడు యం. రాజా తీవ్రంగా ఖండించారు. ఈ దాడులు మీడియా స్వేచ్ఛపై జరిగిన అఘాయిత్య చర్యలుగా ఆయన అభివర్ణించారు. “ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే జర్నలిస్టుల బాధ్యత. ఇటువంటి సమయాల్లో జర్నలిస్టులపై దాడులు జరగడం తీవ్రంగా విచారకరం” అని యం.రాజా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, వీటిని పార్లమెంటు మరియు రాష్ట్ర అసెంబ్లీలో చర్చించి అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. “ఒక్క పాత్రికేయుడిపై దాడి జరిగినా, దేశవ్యాప్తంగా జర్నలిస్టులందరూ ఐక్యంగా స్పందించాల్సిన అవసరం ఉంది. చీకటి కోణాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులే నిజమైన ప్రజాస్వామ్య రక్షకులు. వీరిపై దాడులను సహించం” అని స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలపై నిజాయితీగా కథనాలు ప్రసారం చేయడమే అపరాధమా? అని ప్రశ్నించిన యం.రాజా, జర్నలిస్టులు ఐక్యతతోనే ఇలాంటి దాడులను అడ్డుకోవచ్చని చెప్పారు.



# జీఎస్టీ 2.0తో క్రీడారంగానికి కొత్త వెలుగులు

**క్రీడా సామగ్రి, ఆట బొమ్మలు చౌకగా లభ్యం**
**జీఎస్టీ సంస్కరణలతో స్వర్ణాంధ్ర**
**- వికసిత్ భారత్ దిశగా ముందడుగు**
**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**
జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రభావంతో క్రీడారంగం నూతన మార్గంలో అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఆట బొమ్మలు, క్రీడా పరికరాలపై పన్ను తగ్గడం తో ఇవి మరింత చౌకగా లభ్య మవుతున్నాయని తెలిపారు.
సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమా ల్లో భాగంగా శుక్రవారం నాడు ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ, జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ: “క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడామెరుగుపరిచే సాధనాలు. జీఎస్టీ సంస్కరణ లతో ఎంఎస్ఎంఈలు క్రీడా పరికరాల తయారీ విభాగంలో పెట్టుబడులు పెట్టే అవకాశం ఏర్పడింది.”



“క్రీడాసామగ్రి తక్కువ ధరకు అందుబాటులోకి రావడం యువతలో మరింత ఆసక్తి పెంచుతోంది. ఆనందం, ఆరోగ్యం రెండింటికీ ఈ విధంగా ఆర్థిక మద్దతు లభిస్తోంది.”
“జీఎస్టీ ఆదాయం కుటుంబం విద్య, ఆరోగ్యం, పెట్టుబడులకు ఉపయోగపడేలా మారుతోంది.”
జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ: “సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. క్రికెట్ బ్యాట్లు, బాల్స్, క్రీడా దుస్తులు, బ్యాడ్మిం టన్ రాకెట్లు, బ్యాటరీలేని బొమ్మలపై జీఎస్టీ తగ్గింది.”
“ఉదాహరణకు గతంలో ?1,120 విలువైన క్రికెట్ బ్యాటు ఇప్పుడు ?1,050కి లభిస్తోంది. ఫిట్‌నెస్‌కు





అవసరమైన సామగ్రి తక్కువ ధరకు లభిస్తోంది.”
ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో ఎస్ఏ అజీజ్, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు. శ్రీనివాస రావు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను ఆదుకోవాలని, వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్

### -ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం- కౌలు రైతు సంఘం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ:ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు నేడు మీడియాతోమాట్లాడుతూ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితుల్లో, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:పత్తికి కింటా రూ. 10,050/- మద్దతు ధరను నిర్ణయించాలని కోరారు. సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వర్షాలు అధికంగా పడటం వల్ల ఈ సంవత్సరం పత్తి దిగుబడి తగ్గిందని, ఎకరాకు కేవలం 3 నుండి 5 కింటాల మాత్రమే దిగుమతి వచ్చే అవకాశముందని వివరించారు.
రాష్ట్రంలో 12 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతున్నప్పటికీ, కేంద్రం ట్రంప్ టారిఫ్ పై స్పందించకుండా, అమెరికా నుండి 1,80,000 మెట్రిక్ టన్నుల పత్తిని దిగుమతి చేసుకుంటుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు. విదేశాల నుండి మొక్కజొన్న, గోధుమ వంటి ఆహారధాన్యా లను దిగుమతి చేసుకోవడం వలన దేశీయ రైతులకు గిట్టు బాటు ధరలు దక్కడం లేదని మండిపడ్డారు.
మిర్చి పంట కూడా ఈ ఏడాది ఆశించిన ఫలితాలను ఇవ్వలేక పోయిందని చెప్పారు.
**రైతులకు మద్దతుగా చేసిన ప్రధాన డిమాండ్లు:**
1. వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాల ప్రారంభం. 2. పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి.
3. కౌలు రైతులు సహా అన్ని రైతులకు రుణమాఫీ. 4. డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ సిఫార్సు లను అమలు చేయాలి. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం నాయకులు గుమ్మడ్ల ఏండుకోండలు, రైతు సంఘం నాయకులు రాయుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మార్చి చివరికి టిడ్కో ఇళ్లు

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ

**అనంతపురం హౌసింగ్, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 2300టిడ్కో ఇళ్లను మార్చి చివరి నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగర శివారులోని చిన్మయనగర్ లో ఉన్న టిడ్కో ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. మునిసిపల్, టిడ్కో, హౌసింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఇళ్లను పరిశీలించారు. అధికారులు వీటిపై సరైన సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చెప్పిన పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. దీనిపై ఎందుకు నాకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు ఇప్పుడు జరిగేందుకు అవకాశం లేదని.. అలా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. 2019 నుంచి 24 వరకు జగన్ రెడ్డి టిడ్కో ఇళ్లను పూర్తిస్థాయిలో నాశనం చేశారన్నారు. 2014 నుంచి 19 మధ్య కాలంలో ఎంతవరకు ఇళ్ల నిర్మాణం జరిగిందో అక్కడే మొత్తం ఆగిపోయాయన్నారు. కనీసం ఒక డ్రైన్ వేయలేదని, ఒక కిటికీ కూడా కొత్తగా తగిలించలేదని విమర్శలు చేశారు. అర్బన్ నియోజకవర్గంలో మొత్తం 48 బ్లాక్ లతో ఇళ్ల నిర్మాణం చేపట్టామని,ఇందులో 27 బ్లాక్ లు



పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగిందన్నారు. ఐదేళ్లపాటు లబ్ధిదారులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు, ప్రైవేటు రుణాలు కట్టలేక ఇబ్బందులు పడ్డారన్నారు. వారికి ఇళ్లు దక్కకపోగా, అప్పుల పాలైన పరిస్థితి ఉందన్నారు. గతంలో వైసీపీ నాయకులు ఒక్కొక్కరితో రూ.20వేల నుంచి రూ.50 వేల రూపాయలు వసూళ్లు చేసినట్లు తెలుస్తోందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్మాణాలు పునః ప్రారంభమయ్యాయన్నారు. మొత్తం రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి రూ. 5 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందన్నారు. గతంలో జగన్ రెడ్డి రూ. 11 లక్షల కోట్ల రూపాయలు అప్పులు పెట్టి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారన్నారు. ఈ నేపథ్యంలోనే కొంత ఆర్థికంగా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. అయినప్పటికీ రూ. 4,500 కోట్ల రూపాయలు రుణాలు తీసుకొని ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్ నియోజకవర్గంలో 5,100 ఇళ్ల నిర్మాణం చేపట్టామని,ఇందులో 2,300 ఇళ్లను మార్చి చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. 1,680 ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. ఇందు కోసం రూ. 68 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని,ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు చెప్పారు. వైసిపి హయాంలో అక్రమంగా ఇళ్లు తీసుకున్న వారికి రద్దు చేయబడుతాయని, 2014 నుంచి 19 మధ్య కాలంలో ఉన్న అసలైన లబ్ధిదారులకు ఇళ్లు కచ్చితంగా దక్కుతాయన్నారు. వైసిపిలో లాగా తాము పేర్లు, స్కీంలు మార్చే పరిస్థితి ఉండదని, ప్రజలకు మంచి జరిగే కార్యక్రమాలన్నీ కొనసాగుతాయని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మున్సిపల్ సూపర్డెంట్ ఇంజనీర్ రాజశేఖర్, ఏపీ టిడ్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధారాణి, ఇంజనీర్లు శేఖర్, అవినాష్, భారతి, బుగ్గయ్య చౌదరి, జయరాం నాయుడు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, సరిపూటి రమణ, ఫిరోజ్ అహ్మద్, సుధాకర్ యాదవ్, డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ సభతో కోట్ల రూపాయలు దుర్వినియోగం

### నరేంద్ర మోడీ సభతో కోట్ల రూపాయలు దుర్వినియోగం తప్ప ప్రజలకి ఒరిగింది ఏమీ లేదు..

### సిపిఐ మండల కార్యదర్శి రమేష్

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్)**





ఓర్వకల్ మండలం నన్నూరు విలేజ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ పేరుతో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది . వల్ల సభ వల్ల ప్రజలకి ఒరిగింది ఏమీ లేదని సిపిఐ మండల కార్యదర్శి రమేష్ శుక్రవారం విమర్శించారు.ఓర్వకల్లు మండల కార్యాలయంలో సిపిఐ మండల సహకార దర్శి సుధాకర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పలేదన్నారు. పదివేల బస్సులను బహిరంగ సభకు బస్సులు తరలించడంలో బస్సులేక ప్రజలు ఎక్కడికైనా పోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ బహిరంగ సభకు 350 కోట్లు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు.. వామపక్ష నాయకులను ఉద్యమకారులను అరెస్టు చేసి బహిరంగ సభ జరుపుకోవడం దారుణం అన్నారు. పార్లమెంటు సాక్షిగా ఆంధ్రప్రదేశ్ విభజన హామీలను నెరవేరుస్తాము అని తెలిపిన నాయకులు విభజన హామీలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.. రాయలసీమ వెనుకబాటు తనానికి ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పి ఒక పైసా కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. బలవంతపు భూసేకరణలో పేద రైతుల భూములు లాక్కొని సోలార్ కంపెనీల పేరుతో బడ కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఓర్వకల్లు మండలంలో అనేక పరిశ్రమల కొరకి వేల ఎకరాలు రైతుల భూములు లాక్కొని సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా తీసుకోవడం జరిగింది. అయితే అనేక పరిశ్రమల్లో భూములు కోల్పోయిన రైతులకు కొంతమంది రైతులకు మాత్రమే నష్టపరిహారం ఇవ్వడం జరిగింది,ఇంకా చాలామంది రైతులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు . పునర్వాసం కూడా కల్పించలేదు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి పునర్వాసం కల్పించాలని అదేవిధంగా మండలంలో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు పరిశ్రమలలోఉపాధి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మహబూబ్ బాషా ఏఐవైఎఫ్ నాయకులు వలి తదితరులు పాల్గొన్నారు..

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్)**





కర్నూలు పట్టణంలోని, శుక్రవారం నాడు కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి %ఒ% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్– జి.నాగముని, కూటమి న్యాయవాదుల సంఘం నాయకులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి %ఒ% ఏపీ ఈ డబ్ల్యూ ఐడీసీ డైరెక్టర్– జి. నాగముని మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుండి మన రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రతి కేసు విషయంలో అమరావతికి పోవలసిన పరిస్థితి న్యాయవాదులకు ఉండేదని అన్నారు. న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని చాలాసార్లు ధర్నాలు, ర్యాలీలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. న్యాయవాదుల న్యాయవాదుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, ఏర్పాటు చేస్తున్నారన్నారు. కనుక ఈరోజు ది కర్నూలు డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్ నాయకులు, అదేవిధంగా సీనియర్ అడ్వకేట్ మోహన్ బాబు, దానా రెడ్డి, శివరాం, శివకుమార్ గుప్తా, సురేష్, జనసేన జహంగీర్ భాష, బిజెపి నరసింహులు, రాజేష్, రవి, శాంత కుమార్, గోవిందు, తిరుపతయ్య, ప్రభాకర్, నాగరాజు, సామ్సంగ్, బెస్త సుధాకర్, అయ్యస్వామి చరణ్, లక్ష్మయ్య, జగదీష్, వెంకటేష్, మరికొంతమంది న్యాయవాదులు కలిసి పాల్గొని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ధన్యవాదాలు, అభినందనలు తెలియజేయడం జరిగింది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభలో చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవాలి

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్)**



శుక్రవారం నాడు,ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగసభలో కరెంటు షాక్ తగిలి మునగలపాడు గ్రామానికి చెందిన యువకుడు మృతి చాలా బాధాకరమైన విషయం.. ఆ యువకుని మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓర్వకల్లు మండల సమితి తరపున సంతాపాన్ని తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి బహిరంగ సభలో కరెంట్ షాక్కు గురై మరణించిన యువకునికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు తక్షణమే ఎక్స్గ్రేషియా చెల్లించాలని అదేవిధంగా వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాము

## చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తి పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్)**






పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు డబ్బులు శుక్రవారం నాడు ఓర్వకల్లు మండల %MRPS% మండల అధ్యక్షులు బొగ్గుల మహేంద్ర బాబు ఆధ్వర్యంలో %MRO% ఆఫీస్ దగ్గర ఓర్వకల్లు మండల %RI% మేడం కి తెలియచేయడం జరిగింది. 07/10/2025 నా భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిర్ గావాయి పై లాయర్ రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు. చీఫ్ జస్టిస్ గావాయ్ పైన దాడికి వ్యక్తి పై కేసు నమోదు చేయాలనీ నిరసనగా ఓర్వకల్లు మండలంలో ఉన్నటువంటి మాదిగలు నిరసన తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా ఎంఎస్పి అధికార కాశపోగు సూరి మాదిగ రావడం జరిగింది ,ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు గుండమ్మయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లెపోగు లక్ష్మణ్ మాదిగ ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బొగ్గుల చరణ్ కుమార్ మాదిగ అలాగే ఎంఆర్పిఎస్ కార్యదర్శి కానుగల సుదీర్ మాదిగ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైతులకు స్వల్పకాలిక రుణాలు పంపిణీ

### సొసైటీ చైర్ పర్సన్ క్రిష్ణమోహన్ చౌదరి

### రైతులకు చైర్ పర్సన్ చేతుల మీదుగా రూ.35 లక్షలు అందజేత

**అనంతపురం (ఆత్మకూరు),అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**





మండల పరిధిలోని పి.యాలేరు సొసైటీ నందు రైతులను ఉద్దేశించి ఆర్థిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పి.యాలేరు సొసైటీ చైర్ పర్సన్ క్రిష్ణమోహన్ చౌదరి ఆధ్వర్యంలో డైరెక్టర్లు బొమ్మయ్య, నారాయణప్ప, బ్రాంచ్ మేనేజర్ లు కలసి ఈ కార్యక్రమంలో రైతు రుణాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం పి.యలేరు సొసైటీ చైర్ పర్సన్ కృష్ణమోహన్ చౌదరి చేతుల మీదుగా కొత్తగా 15 మంది రైతులకు రూ. 35 లక్షలు స్వల్పకాలిక రుణాలు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రమాద బీమా కింద జనతా ఇన్సూరెన్స్ ద్వారా వడ్డుపల్లి గ్రామానికి చెందిన పి.లక్ష్మి నారాయణమ్మ(లేట్.రామచంద్ర రెడ్డి)కి రూ.2 లక్షల రూపాయలను చెక్కు రూపంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ స్టీఫెన్ కుమార్, సీఈవో హనుమంత రెడ్డి, మండల నాయకులు, రవీంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటనారాయణ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టేలర్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ అమోఘం











**కుప్పం, రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 17**

మన ధ్యాస : కుప్పం పట్టణంలోని టేలర్ హై స్కూల్ విద్యార్థులు అమోఘ ప్రతిభను కనబరచడం పాఠశాల కీర్తి ప్రతిష్టలను పెంచిందంటూ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సుదర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఉత్తమ ప్రతిభను కనబరిచిన పాఠశాల విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కేంద్రంలోని పి సి ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం నాడు సైన్స్ సెమినార్ జరిగిందన్నారు. జాతీయ సైన్స్ మ్యూజియం, విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, సాంకేతిక విభాగం, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సైన్స్ సెమినార్ నందు జిల్లా పరిధిలో పలు పాఠశాలల నుండి పాల్గొని వారి ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. కాగా జిల్లా స్థాయిలో అనేక ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల తరుపున పాల్గొన్న ఏకైక పాఠశాల కుప్పం టైలర్ హై స్కూల్ మాత్రమే కావడం తమ పాఠశాలకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తమ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు చిహ్నంగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. తమ విద్యార్థులు సాంకేతిక పరంగానే కాకుండా క్రీడా పరంగా కూడా ప్రత్యేక ప్రతిభను చాటుకోవడం జరిగిందన్నారు. శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో తమ పాఠశాల విద్యార్థి పాల్గొనడం ఇందుకు నిదర్శనం అన్నారు. తమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బర్కత్ జిల్లాస్థాయి క్రీడా పోటీలలో వాలీబాల్ విభాగంలో పోటీ పడడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అటు సైన్స్ సెమినార్ నందు, ఇటు క్రీడలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, వారి ప్రతిభకు మెరుగులు పట్టిన పాఠశాల అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు.

# గుంతల రోడ్లను బాగు చేయండి

**ప్రజల ప్రాణాలను కాపాడండి**

**నాసిరకం రోడ్లు వేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి : సిపిఎం నగర కమిటీ**





**అనంతపురం కార్పొరేషన్, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):**

నగర నడిబొడ్డున ఉన్న సప్తగిరి సర్కిల్ నందు గుంతలు పడిన రోడ్లను బాగు చేయాలని కోరుతూ శుక్రవారం సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో పాడైపోయిన రోడ్లలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ నగరంలో ఎక్కడ చూసినా గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నా అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు .రెండు రోజుల క్రితం రామ్ నగర్ దగ్గర గుంతలను తప్పించబోయి ప్రమాదవశాత్తు క్రింద బడి భార్యా భర్తలకు తీవ్ర గాయాలు కాగా ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఆమె మరణించడం బాధాకరమని, ఇలాంటి బాధలు పాలకులకు, ప్రజాప్రతినిధులకు ఏమాత్రం పట్టడం లేదని విమర్శించారు. నెల రోజుల క్రితం సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనే పేరుతో అనంతపురంలో నగరంలో నిర్వహించిన సభకు ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం , మంత్రులు అధికారులు స్టార్ హోటల్ లో బస చేస్తారని లక్షలాది రూపాయలతో సప్తగిరి సర్కిల్ దగ్గర రోడ్డు వేయడం జరిగింది. నెల రోజులు తిరగకముందే రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడం చూస్తుంటే ఎంత ఎంత నిర్లక్ష్యంతో రోడ్లు వేశారో కాంట్రాక్టర్ తో పనులు చేయించిన అధికారులు చెప్పాలి. ఎంత ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారో దీన్ని బట్టి అర్థమవుతుందని విమర్శించారు. ఒక పక్క మనల్ని పరిపాలిస్తున్న నగర మేయర్ షాప్ ఉండగా, ఇంకొక పక్క మున్సిపల్ కౌన్సిల్లో ప్రతిపక్షంగా ఉన్న కార్పొరేటర్ వారి వ్యాపార సముదాయాలు, ఇంకొక వైపు సనాతన ధర్మం పేరుతో తిరుగుతూ, ప్రశ్నించడానికి పుట్టిన పార్టీగా చెప్పుకునే వారి ఆఫీసు ఉన్నా ఇంత గుంతలు పడిన రోడ్డును బాగు చేయాలని అనే కనీసమైన స్పృహ ఈ కూటమి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. నాసిరకంగా రోడ్లు వేసిన కాంట్రాక్టర్ పైన కేసులు పెట్టి ,బ్లాక్ లిస్టులో పెట్టాలని , దీనికి సంబంధించిన అధికారుల పైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పట్ల స్పందన ఏమాత్రం లేదని విమర్శించారు. మునిసిపల్ కమిషనర్ ఎప్పుడు నగరంలోని డివిజన్ లలో పర్యటించిన పాపాన పోలేదని, ఆఫీసులో ఎప్పుడు ఉంటారో, ఉండరో కూడా తెలియని పరిస్థితి ఉందని విమర్శించారు. నగరంలో పాడైపోయిన రోడ్లను బాగు చేయకుంటే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్ , మసూద్, ఇర్ఫాన్, నగర కమిటీ సభ్యులు ఎన్టీఆర్ సీనా, రాజు, గఫూర్ ,ఎర్రి స్వామి, రామాంజి నమ్మ ప్రజాసంఘాల నాయకులు ఇస్మాయిల్, శంకర్ ,శంషాద్, హాజీ వలీ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా మండలస్థాయి క్రీడాపోటీలు





**అనంతపురం క్రీడలు, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):**

స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో బాల బాలికలకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. మండల స్థాయి క్రీడా పోటీలు శు క్రవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. అనంతపురం రూరల్ మండల పరిధిలోని చెయ్యేడు ఉన్నత పాఠశాలలో 69 వ స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ లో భాగంగా వాలీబాల్ అండర్ 17 ఏజ్ గ్రూప్ వారికి బాల బాలికలకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలల నుండి 60 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్ అండర్ 17 బాలుర విభాగంలో ఎజిఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం విజయం సాధించింది. అమ్మాయిల విభాగంలో ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలపై జీ7 ఉన్నత పాఠశాల జట్టు విజయం సాధించింది. ఈ పోటీలలో ప్రతిభ చూపిన వారిని మండల స్థాయి జట్టుకు ఎంపిక చేసి డివిజనల్ స్థాయికి పంపడం జరుగుతుంది. ఈ డివిజనల్ స్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలు ఈనెల 21 న బుక్కరాయ సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తారని మండల కోఆర్డినేటర్ అనంతపురం రూరల్ ఏ.వేణుగోపాల్ పిడి తెలియజేశారు. కార్యక్రమంలో చియ్యేడు ఉన్నత పాఠశాల హెచ్ఎం విశ్వనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు, గోవిందు, నాగవేణి,హరీష్, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగ పురోగతిలో అనస్థీషియా వైద్యులదే కీలక పాత్ర: డాక్టర్ రవి కృష్ణ

**సీనియర్ అనస్తీసియా వైద్యులు డాక్టర్ రవికిష్ణ,డాక్టర్ శేషఫణి,డాక్టర్ మధుసూదన్ రెడ్డి,డాక్టర్ మాధవి లను సత్కరించిన నంద్యాల ఐఎంఏ వైద్యులు.**




**నంద్యాల బ్యూరో,అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** ప్రపంచ అనస్థీషియా దినోత్సవాన్ని గురువారం రాత్రి ఇండియన్ అనస్థీషియా సొసైటీ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, ఐఎంఏ నంద్యాల సహకారంతో స్థానిక మధుమణి సమావేశ భవనంలో ఘనంగా నిర్వహించారు.

ఇండియన్ అనస్థీషియా సొసైటీ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మధుసూదన రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ రాజంపేటకు చెందిన డాక్టర్ బాలరాజు, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు లు విశిష్ట అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నంద్యాలలో ఉన్న అనస్థీషియా వైద్యులు అనస్థీషియా పితామహుడు విలియం థామస్ గ్రీన్ మార్టన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 1846 అక్టోబర్ 16వ తేదీ అమెరికా మాసచూసేట్స్ నగరంలో విలియం థామస్ గ్రీన్ మార్టన్ మొట్టమొదటిసారిగా మత్తుమందు అనస్థీషియా ఇచ్చి ఆపరేషన్ చేయడం జరిగిందని అందువలన అక్టోబర్ 16 ప్రపంచవ్యాప్తంగా అనస్థీషియా దినోత్సవం నిర్వహిస్తున్నారు అని తెలిపారు.వైద్య రంగ పురోగతిలో అనస్థీషియా వైద్యుల దే కీలక పాత్ర అని అన్నారు.డాక్టర్ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో దాదాపు 30 మంది అనస్థీషియా వైద్యులు సేవలు అందిస్తున్నారని తద్వారా ఎంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు కూడా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నంద్యాలలోనే ప్రజలు చేయించుకోవడానికి ఆస్కారం ఏర్పడిందన్నారు.డాక్టర్ బాలరాజు, డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ అనస్థీషియా రంగంలో వచ్చిన వినూత్న మార్పులు,ఉపయోగిస్తున్న అధునాతన పరికరాలు వైద్య ఆరోగ్య రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావితం చేసిందన్నారు.ఈ సందర్భంగా నంద్యాల మొట్టమొదటి అనస్థీషియా వైద్యులు డాక్టర్ రవికృష్ణ, సీనియర్ అనస్థీషియా వైద్యులు శాంతిరాం వైద్య కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ శేష ఫణి, డాక్టర్ మధుసూదన రెడ్డి, మహిళా అనస్థీషియా వైద్యులలో సీనియర్ అయిన డాక్టర్ మాధవీ లను ఐఎంఏ నంద్యాల శాఖ తరపున ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా" ఆపరేషన్ థియేటర్ బయట అనస్థీషియా వైద్యుల పాత్ర" పై డాక్టర్ నాగరాజా రెడ్డి,"అనస్థీషియా రంగంలో కృత్రిమ మేధ వినియోగంపై " డాక్టర్ రవితేజ మల్టీమీడియా సహకారంతో ప్రసంగించారు. సదస్సులో ప్రసంగించిన వీరికి ఐఎంఏ నంద్యాల జ్ఞాపికలు ఇచ్చి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,కార్యదర్శి డాక్టర్ పనీల్ కుమార్, అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభదాయకం


## - ఉద్యాన శాఖ అధికారి హరీంద్ర

## ఎర్రగుంట్లలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన




**బండి ఆత్మకూరు, అక్టోబర్ 17,( రిపబ్లిక్ న్యూస్):-** రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టిసారించాలని దీనివల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చునని ఉద్యాన శాఖ మండల అధికారి హరింద్ర, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ మేనేజర్ ఎస్.రమణారెడ్డిలు సూచించారు. శుక్రవారం మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో నంద్యాల జిల్లా ఉద్యాన శాఖ, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ నంద్యాల శాఖ సంయుక్త నిర్వహణలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా రైతులకు రాయితీలను అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఒక ఎకరానికి ఏడాది వయసు కలిగిన 57 మొక్కలు మొక్కలను ఉచితంగా అందిస్తారని చెప్పారు. అలాగే ఒక హెక్టార్ కు ఏడాదికి రూ 10,500ల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఎరువుల ఖర్చు భరిస్తుందన్నారు. దీంతోపాటు అంతర పంటల సాగు కోసం ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుందని వివరించారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల తర్వాత దిగుబడి ప్రారంభమవుతుందని చెప్పారు. అప్పటినుంచి దాదాపు 25 సంవత్సరాల పాటు దిగుబడి వస్తుందన్నారు. దీంతో ఒక ఎకరాకు ఏడాదికి రూ లక్ష నుండి రూ 1,50 వేల వరకు ఆదాయం పొందవచ్చునన్నారు. అయితే ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకునే రైతులు నీటి వసతి ఉన్న వ్యవసాయ భూమిలో మాత్రమే సాగు చేయాలన్నారు. ఎవరైనా ఆసక్తి గల రైతులు స్థానిక రైతు సేవా కేంద్రంలో సంప్రదించి వారి పేర్లు నమోదు చేయించుకోవాలని చెప్పారు. నమోదు చేయించుకున్న రైతులకు పతాంజలి కంపెనీ, ఉద్యాన శాఖతో కలిసి మొక్కలను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఆయేషా, ఎంపీఈఓ అశోక్ రెడ్డి, పతాంజలి సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం








**అవుకు అక్టోబర్ 17 రిపబ్లిక్ న్యూస్**
ఆకస్మిక గుండెపోటుకు గురైనవ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని, దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని డాక్టర్ అభినయ్ పేర్కొ న్నారు.అవుకు ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ అభినయ్ సీపీఆర్ చేయడం సాధారణ ప్రజలకు తెలియజేశారు ఆకస్మికంగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్ ప్రథమ చికిత్స చేస్తే ప్రాణాపా య స్థితి నుంచి బయటపడతారన్నారు సీపీఆర్ నేర్చుకుని ఇతరుల ప్రాణాలను కాపాడడం వలన, వ్యక్తిగతంగా ఒక మంచి సహాయదారుగా భావించవచ్చు.హార్ట్ అటాక్ వచ్చినప్పుడునీళ్లలో మునిగి శ్వాస ఆగినప్పుడువిద్యుత్ షాక్ తగిలినప్పుడుఊపిరి ఆగినప్పుడు వెంటనే సీపీఆర్ చేయడం వలన వారి ప్రాణాలు కాపాడవచ్చు సాధారణ ప్రజలు కూడా నేర్చుకోవాల్సిన అత్యవసర వుంది సీపీఆర్ నేర్చుకుంటే, ఎప్పటికైనా ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది అని డాక్టర్ అభినయ్ తెలిపారు

# మోసం చేసిన సిరి పాన్ బ్రోకర్

## మోసపోయిన బాధితుడు గోవిందప్ప







**వీకోట రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 17** అవసరాల కోసం బంగారు నగలు మార్వాడీల దగ్గర తాకట్టు పెడితే బాధ్యతలకే తెలియజేయకుండా బంగారు నగలను అమ్మేసుకుంటున్న మార్వాడీలు మరలా బాధితుల వెళ్లి మార్వాడిని ప్రశ్నించగా మీ టైం అయిపోయింది అంటూ ఆవేశంతో బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు మార్వాడీలు కావున మార్వాడివి దగ్గర తాకత పెట్టకండి మనకు గవర్నమెంట్ బ్యాంకులు ఉన్నాయి కదా కుదువు వ్యాపారస్తులుదగ్గర మోసపోయిన బాధితులారా ఇకమీదట మనం మేలుకోవాలి అంటున్న మోసపోయిన బాధితుడు బాధితులందరికీ నా చిన్న విన్నపం పక్క రాష్ట్రమైన తెలంగాణలో కూడా భారీగా మార్వాడీల మోసం చేస్తున్నందుకు ప్రజలంతా కలసి గో బ్యాక్ మార్వడి అంటున్నారు మనం కూడా మేలుకోవాలి గోవిందప్ప.

# పల్లె నివాసానికి అనపర్తి మాజీ ఎమ్మెల్యే శేషారెడ్డి రాక





**అనంతపురం అర్బన్, అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి, కోడలు డాక్టర్ ఎన్ .సుగుణారెడ్డి అనంతపురం లోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి శుక్రవారం విచ్చేశారు. పల్లె నివాసానికి విచ్చేసిన నల్లమిల్లి శేషారెడ్డి, డాక్టర్ సుగుణారెడ్డికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. తమ నివాసానికి విచ్చేసిన వారికి పల్లె కుటుంబ సభ్యులు పుష్ప గుచ్చం అందించి ఆహ్వానించారు. పల్లె కుటుంబముతో కలిసి అల్పాహారం తీసుకున్న అనంతరం రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులు పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి పై చర్చించారు. విద్యా అభివృద్ధి , కళాశాలల పురోగతిపై కలశాల చైర్మెన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి తో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పల్లె నివాసానికి విచ్చేసిన ఎన్ ఆర్ ఐ పురుషోత్తం, ఎలక్ట్రికల్ డీ ఈ రవిశంకర్ ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# చంద్రబాబు ఈవీఎంల ముఖ్యమంత్రి

**వసూల్ రాజా చేనేత నుంచి వసూళ్లు**

**అరవిందరెడ్డికి కాళ్లు, చేతులు విరిచారు**

**రెండు చోట్లా అరాచకాలే**

**మన పోరాటాలతో ..**

**పరిటాల సునితకు నిద్ర ఉండదు**

**మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**

**మెడికల్ ప్రైవేటీరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ**



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన ఆరోగ్యానికి భరోసా కల్పిస్తే చంద్రబాబు మన ఆరోగ్యంపై వ్యాపారం చేస్తున్నాడని రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వ మెడికల్ ప్రైవేటీరణకు వ్యతిరేకంగా చెన్నేకొత్తపల్లిలో శుక్రవారం కోటి సంతకాల సేకరణను ప్రారంభించారు. అనంతరం తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ కేంద్రం నుంచి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు సాధించారు. చంద్రబాబు ఒక్క ఆస్పత్రి కూడా సాధించలేకపోయారు. 17 ప్రభుత్వ కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తామని చంద్రబాబు జిఒ ఇచ్చారు. పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలనే ఉద్దేశంతో జగనన్న ప్రభుత్వ వైద్య కళాశాలలను తీసుకొచ్చారు. చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని నిలదీద్దాం. కోటి సంతకాల సేకరించి గవర్నరుకు వినతిపత్రం అందజేస్తాం. ప్రభుత్వం సాగిస్తున్న దుర్మార్గాలు, ఆరాచకాలు, దౌర్జన్యాలమీద మీరున్నారనే ధైర్యంతోనే నా గొంతు గట్టిగా మాట్లాడతాది. మనం చేస్తున్న పోరాటాలతో ఎంఎల్ఏ పరిటాల సునితకు నిద్ర ఉండదు. యువత తిరగబడతారు. చంద్రబాబు ఈవీఎంల ముఖ్యమంత్రి. నిజంగా వారు ప్రజల ఓట్లతో గెలిచి ఉంటే ప్రజలపట్ల బాధ్యతగా ఉండేవారు. 40 ఏళ్ల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు ప్రతి ఎన్నికల్లోనూ కొత్త అపద్ధాలు చెబుతారు.

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి. పోలీసులు ఎక్కడిపడితే అక్కడ అడ్డుకుంటున్నారు. పాపంపేటలో కాలనీలు కాలనీలు జిపిఎలు చేయించుకుని ఆక్రమించుకోవాలని చూస్తున్నారు. 10 వేల ఇళ్లను ఖాళీ చేయించాలని చూస్తున్నారు. వారందరూ పరిటాల సునిత బంధువులే. నేను ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు పాపంపేటలో ఆపగలిన 20 ఇళ్లను ఎమ్మెల్యే మారగానే కొట్టేశారు. అవికూడా శోత్రియం భూములే. వాటినే కొట్టేశాం. మీవి కూడా పోతాయంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారు.

**వసూల్ రాజా చేనేత నుంచి వసూళ్లు**

ధర్మవరంలో వసూల్ రాజా చేనేత నుంచి వసూళ్లు చేస్తున్నారు. ఎన్ఎస్ గేట్‌లో అరవిందరెడ్డి అనే యువకుడికి కాళ్లు, చేతులు విరిచారు. అటు రాప్తాడు, ఇటు ధర్మవరం రెండు చోట్లా అరాచకాలే. ఇవికాకుండా ఆమె ఎమ్మెల్యే కాగానే పేదల ఇళ్ల నిర్మాణాలపై ప్రభుత్వానికి లేఖ రాసింది. దీంతో 50 వేల ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయాయి. ఏడాదన్నర పూర్తయింది పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. పనుల వద్ద కడ్డీలు, సిమెంటు, పెల్లలు, ఇసుక టిడిపి కార్యకర్తలు ఎత్తుకెళ్లారు. మీకైతే అనంతపురం, బెంగళూరు, హైదరాబాద్, ధర్మవరంలో విలాసవంతమైన భవనాలున్నాయి. లక్షా 80 వేలతో నిరుపేదలు చిన్న ఇల్లు కట్టుకోవడం మీకిష్టం లేదా.

మీది రక్త చరిత్ర. మీరు ప్రజలకు చేసింది శూన్యం. మీ విధానాలను ప్రశ్నించడం నేరమా.బిసి,ఎస్సి,ఎస్టి, మైనార్టిలకు 50 ఏళ్లకు పింఛన్లు ఇస్తామన్నారా?ఒక్క పింఛనైనా ఇచ్చారా..! ఈవీఎంల ద్వారా గెలిపొందారు కాబట్టి ప్రజలను ముప్పుతిప్పలు పెడుతూ దోచుకుంటున్నారు. ప్రజల ఓట్లతో గెలిచి ఉంటే భయం ఉండేది. ఎంతోకొంత పథకాలు అమలు చేశారు. గ్రామ కమిటీలను బలోపేతం చేద్దాం. ప్రజల తరుపున పోరాడాలంటే కమిటీలు ఏర్పాటు కావాలి. రైతు, యువజన, మహిళ, విద్యార్థి, బీసీ, ఎస్సీ,సోషల్ మీడియా కమిటిలు ఏర్పాటు కావాలి. మన గొంతుక పదిమందికి వినిపించాలంటే కమిటీల్లో ఉండేవారు రోడ్డెక్కాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.






# జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ జిల్లాకు చేసిన సేవలు మరువలేనివి.

**పరిశ్రమలకు భూ కేటాయింపులో విశేష కృషి చేసిన జెసి-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**విధి నిర్వహణలో జిల్లా కలెక్టర్, అధికారుల సహకారం మరువలేనివది-జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ ఎస్ హాల్ నందు సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ సెక్రటరీగా బదిలీపై వెళుతున్న జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ జిల్లాలో రీ సర్వేను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారన్నారు. ఏ పని చెబితే ఆ పని అయిపోయేంతవరకు కార్యాలయం నుంచి వెళ్లేవారు కాదని, రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసే మనస్తత్వం కలిగిన వ్యక్తిని కొనియాడారు. రే సర్వే, రెగ్యులర్ రెవెన్యూ సమస్యలు దాదాపు 25 వేల దరఖాస్తులను సమర్థవంతంగా పరిష్కరించడం జరిగింది. రెవెన్యూ సమస్యలు ఈ జిల్లాలో ఎక్కువగా ఉన్నాయని వాటి పరిష్కారానికి జాయింట్ కలెక్టర్ గారు చాలా కూల్ గా డీటెయిల్ గా వెళ్లి ఒక్కొక్క పనిని సిస్టమేటిగ్గా పరిష్కరించడం జరిగిందన్నారు. పరిశ్రమలకు భూ కేటాయింపులో జెసి గారు చేసిన కృషి మరువలేనిదన్నారు. జిల్లాలో జరిగిన యోగాంధ్ర, పీఎం గారి శ్రీశైలం పర్యటన మరియు జిల్లాలో జరిగిన సంఘటనలు జిల్లా యంత్రాంగం సహకారంతో ఎంతో విజయవంతంగా పూర్తి చేశారన్నారు. జెసి గారు ఏడు సంవత్సరాలు సైంటిస్ట్ గా పనిచేసి సివిల్స్ రాసి ఐఏఎస్ సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. నంద్యాల జిల్లాకు ఒక మంచి జేసీగా ప్రతి ఒక్కరి మన్ననలు పొందిన జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ బదిలీపై వెళ్లడం ఎంతో బాధాకరంగా ఉందన్నారు. సివిల్ సప్లై కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బదిలీపై వెళుతున్న జెసి గారు అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకొని మరిన్ని ఉన్నత పదవులకు వెళ్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం బదిలీపై వెళుతున్న జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ... జిల్లాలో ఒక జాయింట్ కలెక్టర్ గా పని చేయాలంటే మొదటగా కలెక్టర్ గారి సపోర్టు, అధికారుల సపోర్టు ఉండాలన్నారు. ఇక్కడ కలెక్టర్ గారి సపోర్ట్ వల్ల ఉండడంవల్ల బాగా పనిచేయగలిగానని తెలిపారు. నంద్యాల జిల్లాలో ఒక సంవత్సరం 3,నెలలో అన్ని శాఖల అధికారులు ఇచ్చిన సహకారం మరువలేని దన్నారు. ప్రతి అధికారి ఒత్తిడిలకు గురికాకుండా నిధులు నిర్వహించినట్లయితే ఎలాంటి పని అయినా సమర్థవంతంగా చేయగలరన్నారు. అన్నమయ్య జిల్లాలో జాయింట్ కలెక్టర్ గా పనిచేసి ఎన్నో జ్ఞాపకాలు తీసుకెళ్తున్నానని అధికారులందరూ నాపై చూపిన ప్రేమ అభిమానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ గారు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. దాదాపు 15,నెలల కాలంపాటు పనిచేసిన జాయింట్ కలెక్టర్ గారు మిత భాసి, మృదుస్వభావి, శాంతి స్వభావి ప్రతి ఒక్కరితో ఎంతో సన్నిహితంగా ఉండేవారన్నారు. జిల్లా అభివృద్ధికి తమదైన శైలిలో విధులు నిర్వహించి ప్రతి ఒక్కరి మన్ననలు పొందారన్నారు. ఇలాంటి మంచి అధికారి ఇంకా కొద్ది కాలం పాటు మన జిల్లాలో పనిచేసుంటే ఎంతో బాగుండేదని డిఆర్ఓ, పలువురు అధికారులు ఆకాంక్షించారు.అనంతరం జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు జాయింట్ కలెక్టర్ గారితో ఉన్న అనుభవాలు జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఆర్డీవోలు, తాహసిల్దారులు, వివిధ శాఖల అధికారులు జాయింట్ కలెక్టర్ గారికి జ్ఞాపికను అందజేసి శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# రాయలసీమను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.

## ప్రచార, ఆర్భాటాలే తప్ప రాయలసీమకు ఒరిగిందేమీ లేదు-బొజ్జా దశరథరామిరెడ్డి.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** గతంలో దేశంలోని 100 వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కార్యక్రమం చేపట్టిన కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం, ఆ కార్యక్రమం అమలు చేయ్యడంలో విఫలమయ్యిందని విమర్శించిన ప్రధానమంత్రి గారు, ఇప్పుడు కర్నూలు సభలో రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక ప్యాకేజీ అమలుపై ఒక్క మాట ప్రస్తావించకపోవడం రాయలసీమ వాసులకు తీవ్ర నిరాశ కలిగించిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా ప్రజలపై భారంగా జీఎస్టీ పన్నులు విధించిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా స్వల్ప పన్ను తగ్గింపును "ప్రజలకు లాభం"గా ప్రదర్శిస్తూ "జీఎస్టీ %-% 2 వారోత్సవ ప్రారంభ సభ" ద్వారా ప్రధానమంత్రి ప్రచారం చేయడం ప్రజలను మోసపరిచే ప్రయత్నంగా ప్రజలు భావిస్తున్నారని విమర్శించారు. ఈ ప్రచారం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని వినియోగించుకోవడం, ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరింత భారంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా రాయలసీమ అభివృద్ధి కార్యక్రమాలు మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన మూడు ప్రధాన తప్పిదాల వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి



దెబ్బతిన్నదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైదరాబాదు రాజధానిని 10 సంవత్సరాలపాటు కొనసాగించకుండా తొందరపడి అమరావతికి తరలించడం, కేంద్రం నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టును రాష్ట్రం స్వయంగా చేపట్టడం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి మించి సంక్షేమ పథకాలు చేపట్టడం.

ఈ నిర్ణయాల కారణంగా రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లి అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆయన వివరించారు. ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా చిన్నచిన్న అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగించలేని స్థితి ఏర్పడిందని బొజ్జా పేర్కొన్నారు. ఉదాహరణకు ఎ ఏడు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న అలగనూరు రిజర్వాయర్ పునరుద్ధరణకు కేవలం 3 కోట్ల రూపాయలు కేటాయించడానికీ ప్రభుత్వానికి చేతగాకపోయిందని, అదే విధంగా, రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులలో రెండు నుండి పది శాతం పనులు పూర్తి చేయడానికి అవసరమైన 1,500 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయలేకపోయిందనీ.. ఈ కారణంగా 7 లక్షల ఎకరాల సాగునీటి సదుపాయం అందకుండా రైతులు నష్టపోతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రధానమంత్రి గారి పర్యటనకు వందలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ కూడా, రాయలసీమ రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న కరువు, నీటి కొరత, వలస సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. లక్షలాది ప్రజల ఆకాంక్ష అయిన సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లను రాయలసీమలో ఏర్పాటుపై ప్రకటన రాకపోవడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాయలసీమ పట్ల చిత్తశుద్ధి లేదని మరోసారి బహిర్గతం అయిందని బొజ్జా ఘాటుగా విమర్శించారు. రాయలసీమ అభివృద్ధి పట్ల ప్రధానమంత్రి గారి నుంచి ఏ విధమైన ప్రకటన రాకపోవడం ప్రజల్లో తీవ్ర నిరాశ కలిగించిందని బొజ్జా దశరథ రామిరెడ్డి తెలిపారు.

# ప్రధానమంత్రి శ్రీశైల పర్యటన విజయవంతం

## జిల్లా కలెక్టర్ రాజకుమారిని అభినందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** భారత గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం శ్రీశైలం పుణ్యక్షేత్ర పర్యటన విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిని ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి నంద్యాల, కర్నూలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ప్రధానమంత్రి పర్యటనకు సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ చాంబర్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పర్యటనను ఎస్ఓపీ మార్గదర్శకాలకు అనుగుణంగా సాఫల్యవంతంగా నిర్వహించామని తెలిపారు. సున్నిపెంట హెలిప్యాడ్ నుండి భ్రమరాంబ గెస్ట్ హౌస్ వరకు 10.2 కిలోమీటర్ల అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ మరియు వ్యర్థ పదార్థాలు లేకుండా శుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. హెలిప్యాడ్ నుంచి భ్రమరాంబ గెస్ట్ హౌస్ వరకు ఉన్న 8 స్పీడ్ బ్రేకర్లను తొలగించి వాహనాలు సాఫీగా ప్రయాణించేలా చర్యలు చేపట్టామని వివరించారు. అలాగే హెలిప్యాడ్ పరిసరాలు, శివాజీ స్ఫూర్తి కేంద్రం, నందిగుడి సర్కిల్ ప్రాంతాల్లో అటవీ శాఖ రెస్క్యూ



బృందాలు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. పర్యటన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించామని, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా క్రమబద్ధంగా నియంత్రణ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి పర్యటన సమయానికి ముందు మరియు అనంతరం కూడా భక్తులను క్యూలైన్లలో సక్రమంగా అకామడేట్ చేసి దర్శనం కల్పించడం వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తలేదని పేర్కొన్నారు. ప్రాచీనమైన శ్రీశైల క్షేత్రం మహిమకు భంగం కలగకుండా, ఆలయం ఆధ్యాత్మిక వాతావరణం నిలుపుకునేలా తక్కువ మోతాదులో పుష్పాలతో అలంకరణ చేసినట్లు తెలిపారు. అప్పటి కాలంలో శ్రీశైలం క్షేత్రం ఉన్న రూపాన్ని ప్రతిబింబించేలా, అవసరమైన ప్రదేశాల్లో మాత్రమే కార్పెట్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఆలయ పుష్పాలంకరణ కోసం బెంగళూరు నుండి పూలను తెప్పించే ముందు అక్కడే నాణ్యత తనిఖీ చేయించి, పుణ్యక్షేత్రం శోభను మరింత పెంచేలా సుందరంగా అలంకరించామని వివరించారు. ప్రధానమంత్రి శ్రీశైలం పర్యటనకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను డాక్యుమెంటేషన్ రూపంలో సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని కలెక్టర్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, ద్వితీయ జ్యోతిర్లింగం మరియు శక్తిపీఠం అయిన శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక ఉల్లాసంతో నిండిపోయారని పేర్కొన్నారు. శ్రీశైల క్షేత్రంలోని ఆధ్యాత్మిక శక్తిని ప్రధానమంత్రి స్వయంగా అనుభవించారని ముఖ్యమంత్రి వివరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి నాయకత్వంలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. భద్రత, ప్రజా నిర్వహణ, వసతి, ట్రాఫిక్, కమ్యూనికేషన్, మీడియా సమన్వయం వంటి అన్ని విభాగాల్లో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ఆయన ప్రశంసించారు.

# యువజన ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** యువజన ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన సంక్షేమ శాఖ%-%సెట్కూరు ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న నంద్యాల జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ యువత తమ ప్రతిమను ప్రదర్శించడానికి యువజన ఉత్సవాలు అద్భుత వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖాధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నెల 29న నంద్యాల శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు ఏడు విభాగాల్లో నిర్వహించబడతాయని.... వీటిలో 1) జానపద నృత్యం (గ్రూప్), 2) జానపద గీతం (గ్రూప్), 3) కథా రచన, 4) కవితా రచన, 5) డిక్లేమేషన్ (ప్రసంగ పోటీ), 6)



పెయింటింగ్, 7) ఇన్నోవేషన్ %-% సైన్స్ మేళా ఉన్నాయని సెట్కూరు సీఈఓ డా కె. వేణుగోపాల్ తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వారు జాతీయ స్థాయికి ఎంపికవుతారని తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, మరియు పాల్గొన్న కళాకారులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు అందజేయబడతాయన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన యువతీ యువకులు తమ పేరు లేదా బృందం పేరును వెబ్ లింక్ **https://bit.ly/ndldyf25** ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోలేని వారు అక్టోబర్ 29న ఉదయం 9.00 గంటలలోపు నేరుగా కళాశాలలో వచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు మొబైల్ నంబర్లు 92922 07601, 83281 81581లను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ నాయక్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య, సెట్కూరు పర్యవేక్షణ అధికారి శ్యామ్ బాబు పాల్గొన్నారు.

# జి.ఎస్.టి తగ్గింపుతో క్రీడా పరికరాల రేటు తగ్గించడం జరిగింది

## జిఎస్టి తగ్గింపు ధరలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి -సెట్కూర్ సిఈఓ డాక్టర్ వేణు గోపాల్

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** జి.ఎస్.టి తగ్గింపుతో క్రీడా పరికరాల రేటు 12 నుంచి 5,శాతం వరకు తగ్గించడం జరిగిందని సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు మరియు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ ' పై అవగాహన కొరకు టాయ్స్ మరియు స్పోర్ట్స్ దుకాణాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్కూర్ సి ఈ ఓ డాక్టర్. వేణు గోపాల్ మాట్లాడుతూ... నూతన జి యస్ టి స్లాబు ల సవరణ వల్ల క్రీడా పరికరాలపై జి.ఎస్.టి 12% నుండి 5% తగ్గినదని, క్రీడాకారులకు క్రీడా వస్తువులు ఇప్పుడు 5% రేటు




కిందకు వస్తాయని, తగ్గిన పన్ను భారం వల్ల డబ్బు ఆదా అవుతుందని, ఇది క్రీడాకారులకు ప్రోత్సాహకరమని తెలిపారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వాన్ని మరియు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయనిస్తాయని పేర్కొన్నారు. నంద్యాల మండల అభివృద్ధి అధికారి సుగుణ శ్రీ మాట్లాడుతూ స్థానిక బొమ్మల సమూహాలు మరియు క్రీడా వస్తువుల పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వం "మేక్ ఇన్ ఇండియా" చొరవను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. తగ్గిన %+ూ% రేట్ల వలన దేశీయ డిమాండ్‌ను పునరుద్ధరించాయి మరియు ఎగుమతి పోటీతత్వాన్ని పెంచాయి, బొమ్మలు మరియు క్రీడా వస్తువులకు ప్రపంచ కేంద్రంగా మారాలనేదే భారతదేశ లక్ష్యం అని తెలిపారు. జీఎస్టీ తగ్గింపు ధరలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారుఈ కార్యక్రమాలలో సెట్కూరు సూపరిటెండెంట్ శ్యామ్ బాబు, క్రీడా ప్రాధికార సంస్థ శిక్షకులు సుదర్శన్, కిశోర్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 496వ వర్ధంతి.



**నంద్యాల బ్యూరో,అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీకృష్ణదేవరాయల 496వ వర్ధంతి ని నంద్యాల జిల్లా కాపురాక్స్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. విజయనగర సామ్రాజ్యదిశుడు శ్రీకృష్ణదేవరాయల వారి చిత్రపటానికి పూలమాలవెసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాపురాక్స్ జిల్లా కోఆర్డినేటర్ కామిని మల్లికార్జున్,జిల్లా అడ్మిన్ చెన్నం శ్రీనివాసులు, పసుపులేటి జనార్ధన్,సుబ్బరాయుడు, తోటరామయ్య పాల్గొన్నారు.

# పట్టణ పేదరిక నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

## -మెప్మా నూతన పిడి వెంకట దాస్.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మరియు మహిళా సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్న మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్ (మెప్మా) ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ)గా వెంకట దాస్ గురువారం నంద్యాల పట్టణంలో బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలోని మెప్మా కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఆయన లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన పీడీ వెంకట దాస్ మాట్లాడుతూ...



ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పట్టణ ప్రాంత పేదలకు, ముఖ్యంగా స్వయం సహాయక బృందాల మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, లబ్ధి చేకూరే కార్యక్రమాలు సకాలంలో క్షేత్రస్థాయి వరకు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మెప్మా ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు- స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఆర్థిక తోడ్పాటు (బ్యాంకు లింకేజీ), వీధి వ్యాపారులకు సహాయం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే తన ప్రథమ లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. పేదరికం లేని, స్వయం సమృద్ధి సాధించిన పట్టణ సమాజాన్ని నిర్మించడంలో నంద్యాల మెప్మా యూనిట్‌ను ఆదర్శంగా నిలపడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. వెంకట దాస్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మెప్మా సిబ్బంది, పలు స్వయం సహాయక సంఘాల సభ్యులు, పట్టణ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మెప్మాలో ఆయన అందించిన సేవలను, సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలను పలువురు ప్రశంసించారు. ఆయన సారథ్యంలో నంద్యాల పట్టణంలోని పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కర్నూలులో కార్తీకమాస వనభోజన కార్యక్రమం



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం నాడు,కర్నూలు శేషన్న నగర్‌లో ఈ ఏడాది కూడా ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంలో కర్నూలు జిల్లా డి.ఎఫ్.సి.ఎస్ చైర్మన్ బి.ఎస్. నవీన్ కుమార్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. నగర అధ్యక్షులు అమ్మ మెస్ శ్రీనివాసులు మరియు కమిటీ సభ్యులూ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. చైర్మన్ తెలిపారు,"కులబంధువులు ఐకమత్యంతో, సాంప్రదాయ పద్ధతిలో జరుపుకునే వనభోజన కార్యక్రమం మన ఏకతకు ప్రతీక. అందరి సహకారంతో దీన్ని విజయవంతం చేద్దాం. అంతేకాక, బెస్ట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు టీ.జి. రమేష్, భాస్కర్గార్లుకూడాఅభిప్రాయపడ్డారు:"ఇలాంటి వనభోజనాలు మన ఐక్యతకు గొప్ప సంకేతం. కులబంధువుల మధ్య బంధాలు మరింత బలపడతాయి. ఈ కార్యక్రమంలో బత్తిని రాధాకృష్ణ, కొత్తిమీర వెంకటేష్, అనిల్ కుమార్, గోవిందస్వామి, ఎద్దుల వెంకటేష్, చిరంజీవి, అర్జున్, దర్గా స్వామి, వై. వెంకటేష్, అశోక్, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# నన్నూరు చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్యం గురించి పరామర్శించిన గౌరు వెంకటరెడ్డి



**ఓర్వకల్ ప్రతినిధి, ఆగస్టు 17, (రిపబ్లిక్ న్యూస్)**

శుక్రవారం నాడు ఉరవకల్లు మండలం నన్నూరు గ్రామం,తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఇటివల కిడ్నీ సంబంధిన ఆపరేషన్ చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని నేడు వారి స్వగృహంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత వెంకటరెడ్డి పార్టీ నాయకులతో పరామర్శించారు. అనంతరం వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలోపార్టీ గ్రామ నాయకులు బి.విశ్వేశ్వరరెడ్డి, తలారి విజేయుడు , జాకీర్ హుస్సేన్ సర్కార్ హుస్సేన్ , పొట్టేల మోహన్ , శేఖర్ రెడ్డి,తిమ్మారెడ్డి , కరీం ఖాన్ గారు, కృష్ణుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ఎఫ్ఎల్ఎన్ అమలులో ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలదే కీలక పాత్ర

**: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి**

**గుణాత్మక విద్య బోధించి, ప్రాథమిక స్థాయి నుండే సామర్థ్యాలు పెంపు దిశగా కృషి చేయాలి**




**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం డైట్ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమర్సీ (ఎఫ్ఎల్ఎన్) అమలులో ఆయా మండలాల ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ అమలులో భాగంగా ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంచి గుణాత్మక విద్యా బోధన ద్వారా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ముందుకు పోతుందని ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల సామర్థ్యాలు పెంపు దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, విరిగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పై ప్రత్యేక దృష్టి సారించాలని, పట్టిషంగా అమలు చేసి విద్యార్థులందరు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత విధంగా కృషిచేయాలని,ఎంఈఓ లు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు పాఠశాలలను సందర్శించినప్పుడు ఒక పాఠశాలలో సుమారు 35 నిమిషాల సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్,, అసిస్టెంట్ మోనిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి,, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారులు పాల్గొన్నారు

# భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 ( రిపబ్లిక్ న్యూస్ )**భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కోల్చారం మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేశారు.భూ భారతి పెండింగ్ దరఖాస్తులను, భూ రికార్డులను, హాజరు పుస్తకాల్ని పరిశీలించారు. వివిధ భూ సమస్యలతో తహసీల్దార్ కార్యాలానికి వచ్చిన భూ బాధితులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.భూ సమస్యలతో వచ్చిన ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారాన్ని సూచించాలన్నారు. భూ సమస్యల వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ పురాతన గుడికోట దేవాలయంలో పూజలు



**రాయికల్ పట్టణం అక్టోబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పురాతన దేవాలయం గుడికోటలో తహసీల్దార్ నాగార్జున శుక్రవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు సాయి సుధీర్ శర్మ ఆలయ చరిత్ర గురించి వివరించారు. ఆలయ కమిటీ సభ్యులు తహశీల్దార్ ను, ఆర్ఐ పద్మయ్యను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చ శ్రీధర్, ఏనుగందుల శ్రీనివాస్, బత్తిని నిరంజన్, సంకోజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బి.సి రిజర్వేషన్లపై ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ రేపు తెలంగాణ బంద్.



**మల్లాపూర్ అక్టోబర్ 17 ( రిపబ్లిక్ న్యూస్)**
రేపటి రాష్ట్ర బంద్ ను విజయవంతం చెయ్యాలని కోరుతూ మల్లాపూర్ మండల కేంద్రంలో బీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక వెంకటేశ్వర దేవాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, బీసీలకు 42% రిజర్వేషన్లు వచ్చే వరకు బీసీలంతా ఐక్యంగా పోరాడాలని, పార్టీలకతీతంగా కొట్లాడాలని కోరారు. రేపు అందరు స్వచ్ఛందంగా వ్యాపార సముదాయలు, విద్యా సంస్థలు అన్ని బంద్ చేసి సహకరించాలని కోరారు.

# గంజాయిని సాగు చేయడం నేరం

**యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ**

**ఆందోల్ ప్రతినిధి అక్టోబర్ 17 ( రిపబ్లిక్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్రం జడ్పిటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఖాదిరాబాద్ రమేష్ మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ గంజాయి లాంటి వ్యసనాలకు అలవాటు పడి చెడు దారిని ఎంచుకొని వారు చదువుకొని ఎంతో ప్రయోజనాత్మకంగా ఉండాల్సిన వాళ్ళు వారి కుటుంబాన్ని ఎంతో సంతోషభావాలతో కళకళలాడించే సమయంలో మంచి ఉద్యోగం భార్యా పిల్లలతో ఎంతో సంతోషంగా ఉండాల్సిన సమయంలో చెడు వ్యసనాలకు అలవాటు పడి ప్రాణాలు కోల్పోవడమే కాకుండా కుటుంబాన్ని రోడ్డుపై వదిలేసే పరిస్థితికి దిగజారుతున్నారు కావున గంజాయి సాగు చేసేవారు ముందుగావెంటనే గంజాయి సాగును అప్పివేసి డ్రగ్స్ సప్లై కి వెంటనే అరికట్ట వేయాలని దీనివల్ల పోలీస్ ఎక్సైజ్ సిబ్బందికి రాళ్ళనక ముల్లనక పొలాల చుట్టూ తిరుగుతూ అనేక అవస్థలు పడాల్సిన పరిస్థితి దాపురిస్తుంది ఎవరు ఏ టైం లో గంజాయి పోతుందని డ్రగ్సు వెళ్తుందని ఉద్యోగాలను ప్రాణంగా పెట్టి ఎదురుచూడాల్సిన పరిస్థితి సిబ్బందికి ఎదురవుతుంది కావున ఈ సమస్యకు పరిష్కారం గంజాయి ఎవరు కూడా సాగు చేయకూడదు చెడు వ్యసనాలకు అలవాటు పడే యువకులను ఎవరి కుటుంబాల్లో వాళ్ళు తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి సమస్యలు ఎదురు కావని ఆయన అన్నారు

# రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందుస్తు దీపావళి వేడుకలు





**రాయికల్ పట్టణం,అక్టోబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు జరుపుకున్నారు పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందుగా దీపావళి వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది ఇందులో భాగంగా విద్యార్థులు పిండి మరియు మట్టితో ప్రమిదలు వత్తులు తయారుచేసి సొంతంగా దీపాలు వెలిగించడం జరిగింది
వివిధ రకాలైన పూలు మరియు కాగితాలతో దీపావళికి సంబంధించిన ప్రాజెక్ట్ వర్క్ తయారుచేసి పాఠశాల ఆవరణ అందంగా ముస్తాబు చేశారు మరియు విద్యార్థులు దీపావళి యొక్క గొప్పతనాన్ని ఉపన్యాసం ద్వారా మిగతా విద్యార్థులకు తెలియజేశారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దీపావళి అనేది చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ముఖ్యమైన పండుగ ఇది సాధారణంగా ఐదు రోజుల పండుగ ఇందులో దీపాలను వెలిగించడం, బాణసంచా కాల్చడం, లక్ష్మీ పూజ చేయడం వంటి సంప్రదాయాలు ఉంటాయి. శ్రీరాముడు వనవాసం తరువాత అయోధ్యకు తిరిగి రావడాన్ని, నరకాసురుడిపై శ్రీకృష్ణుడి విజయాన్ని, మరియు లక్ష్మీదేవి ఆవిర్భావం వంటి అనేక పురాణ గాథలకు ఈ పండుగతో సంబంధం ఉంది. అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు ప్రిన్సిపాల్ జె వేణుగోపాల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రేపు జరిగే బంద్ కార్యక్రమానికి పూర్తి మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**



తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు కోసం బీజేపీపై ఒత్తిడి పెంచేందుకు బీసీ జేఏసీ ఈ నెల 18న ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ కు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని,“తెలంగాణ ప్రజలు మేల్కొనేందుకు బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ కు తమ పార్టీ మద్దతు ఇస్తున్నది అన్నారు. బిసి బంద్ ను ప్రజలు సంపూర్ణంగా విజయవంతం చేసి బీసీల శక్తిని చాటాలని పిలుపునిచారు.
కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తేలేదు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని పార్టీల బీసీలంతా ఏకం కావాలి”అని పిలుపునిచ్చారు.రాహుల్ గాంధీ గారి ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.

# చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి.

**- చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారి మీద దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే.**

**- సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కే రక్షణ లేకపోతే సాధారణ దళితుల పరిస్థితి ఏమిటి?**

**- దాడి ఘటనను సుమోటో గా స్వీకరించి నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలి.**






**రాయికల్ పట్టణం, అక్టోబర్17,( రిపబ్లిక్ న్యూస్)**
భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారిపై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు
జగిత్యాల జిల్లా రాయికల్ మండల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిరసన ధర్నాను నిర్వహించారు....ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ గారి స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు . ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సిజే పై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు. రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈదాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల ప్రధాన కార్యదర్శి బెక్కెం వెంకటేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పాలేపు బాలరాజ్ లింగంపెల్లి రాజేష్ నిషా రాజేష్ బిరుదుల హరీష్ రేవా వెంకటేష్ బిరుదుల శేఖర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు......

# ప్రభుత్వ జూనియర్ కాలేజికి ప్రొజెక్టర్ అందజేత



**మల్లాపూర్ అక్టోబర్ 17 ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్లాపూర్ లో డిజిటల్ క్లాసులు ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆన్లైన్ క్లాసులు నిర్వహించడం కొరకు ప్రొజెక్టర్ లేనందున ఆన్లైన్ క్లాసులు నిర్వహించుటకు గాను మొబైల్ ఫోన్ ద్వారా అధ్యాపకులు డిజిటల్ క్లాసులు చూపించేవారు. గతంలో నమస్తే తెలంగాణ పేపర్లో వచ్చిన ఆర్టికల్ కు ప్రతిస్పందించి రాఘవపేట గ్రామానికి చెందిన కుడుక దేవా రెడ్డి 13 వేల రూపాయలు విలువగల ప్రొజెక్టర్లును ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్లో డిజిటల్ పాఠాలు శ్రద్ధగా విని ఎంసెట్, నీట్ లలో మంచి ర్యాంకులు సాధించాలని, అదే నాకిచ్చే పెద్ద బహుమతి అని, ఇకముందు కళాశాలకు ఏ అవసరాలు వచ్చినా నేను ముందుంటానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు నంచర్ల రాజేష్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్) మరియు సంతోష్ కుమార్, మహేష్ మరియు దేవా రెడ్డి పాల్గొన్నారు.

# వక్ఫ్ భూముల పరిరక్షణకు విశేష కృషి చేసిన వక్ఫ్ సిబ్బంది కి అభినందనలు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**
విశాఖపట్నం జిల్లా,పెదగంట్యాడ మండలంలోని దేవాడ గ్రామంలో ఎన్టీపీసీ సింహాద్రి సంస్థ ఆధీనం లో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను గుర్తించడంలో వక్ఫ్ శాఖ విశేష కృషి చేసింది. ప్రభుత్వ అల్పసంఖ్యాక సంక్షేమ శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు జరిగిన సర్వేలో 319.10 సెంట్ల వక్ఫ్ భూమి అన్యాక్రాంతమైన దిగా గుర్తించబడింది.ఈ విజయంతో రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ బోర్డు ఇప్పటి వరకు 479 ఎకరాల అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను తిరిగి గుర్తించి పరిరక్షించగలిగింది. భవిష్యత్తు లో మరిన్ని వక్ఫ్ భూముల పరిరక్షణకు కట్టుబడిఉన్నామని వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్అజీజ్ తెలిపారు. ఈ సందర్భంగా వక్ఫ్ సర్వే కమిషనర్ కార్యాలయంలో వక్ఫ్ బోర్డు సీఈఓ షేక్ మహమ్మద్ అలీ, సర్వే కమిష నర్ షేక్ షిరీన్ బేగం, సిబ్బందిని పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.అలాగే, అసిస్టెంట్ సర్వే కమిషనర్ వై. తోయజాక్షరావు, సర్వేయర్లు జి. శివ నాగేశ్వరరావు, రౌతు హనుమంతు, బి.ఆర్.వి.శివ లను కూడా ఛైర్మన్ అభినందించారు.


# శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న నటి రాశి



**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు:అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**
పెనుగంచిప్రోలు గ్రామంలోని పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని ప్రముఖ సినీనటి రాశి ఈ రోజు తన కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.
సుమారు 16 సంవత్సరాల క్రితం అమ్మవారికి ముడుపు కట్టినట్టు ఆమె గుర్తు చేసుకున్నారు. "ఇక్కడ ముడుపు కట్టుకుంటే ఏ కోరికైనా తీరుతుంది అనే నమ్మకంతో, అప్పట్లో నాకు పాప పుట్టాలని కోరుకున్నాను. దేవి ఆశీర్వాదంతో ఆ కోరిక నెరవేరింది. ఈ రోజు అదే మొక్కు చెల్లించడానికి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది" అని రాశి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె, అమ్మవారి దర్శనాన్ని ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న దేవస్థాన అధికారులను ప్రశంసించారు.

# సీఐ వై.వి.ఎల్.నాయుడు కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి, మీరు అనేక స్ఫూర్తి దాయక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజలతో మమేకమై ఒక బాధ్యత గల పౌరుడిగా పనిచేస్తూ, సమాజ శ్రేయస్సును కోరుతూ, విలువైన వ్యక్తిత్వ వికాస సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.మీ సేవా దృక్పథం, ప్రజలపై మీ శ్రద్ధ, విధిపట్ల నిబద్ధత ఇవి అందరి ప్రశంసలు పొందడానికి కారణమయ్యాయి.ఇలాంటి మరెన్నోపుట్టినరోజులు జరుపుకుంటూ, భవిష్యత్తులో మరింత శోభాయమానమైన స్థాయికి ఎదగాలని, ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని కోరుకుంటున్నాము. భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాన్ని, కుటుంబం తో ఆనందంగా జీవించే శక్తిని ప్రసాదించుగాక.మీ జన్మదినం సందర్భంగా మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు! ప్రజా రిపబ్లిక్ దినపత్రిక



# స్త్రీ మరియు శిశు సంక్షేమ భవనంలో కిశోర బాలికల్లో రక్త హీనతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం డా.కే.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ఆధ్వర్యంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.ప్రభావతి నేతృత్వంలో కిశోర బాలికల్లో రక్త హీనతపై అవగాహన కల్పించే శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.ఎం.రవి కిషోర్ అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సందర్భంగా డా.ఆర్. ప్రభావతి రక్తహీనత కారణాలు, రకాలు, దీని ప్రభావాలు మరియు నివారణ మార్గాలు గురించి విపులంగా వివరించారు. ముఖ్యంగా పోషకాహారం లోపం వల్ల తలెత్తే సమస్యలను గుర్తించి, సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, పోషక తోటల పెంపకంపై అవగాహన కల్పించారు.ఆమె అందరికీ సహజ పద్ధతిలో కూరగాయలు పెంచుకునే తోటలు ఏర్పాటు చేయాలని, రసాయన ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులు ఉపయోగించి కుటుంబ పోషక అవసరాలు తీర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 65 మంది విస్తరణ సిబంది, అంగన్వాడీ సూపర్ వైజర్లు, నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజ్ఞాన పంచన వేదికగా నిలిచింది.

# ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ధన్వంతరి జయంతి ఘనంగా నిర్వహణ







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, మాజీ బీజేపీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య మార్గదర్శకత్వం లో ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమం నందిగామ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ హాలులో అక్టోబర్ 17న జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, మాజీ బీజేపీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, రాష్ట్ర తెలుగు తోరణం మీడియా ప్రతినిధి అన్నవరపు బ్రహ్మయ్య పాల్గొన్నారు.సభకు అధ్యక్షత వహించిన రూరల్ వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డివి నాగేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామీణ వైద్యుల సేవల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఏచూరి రాము, మునుగంటి కామేశ్వర రావు, అన్నవరపుగణపతిరావు, వినుకొల్లు నవీన్ బాబు, నిమ్మనపూడి రాణా ప్రతాప్ వంటి సంఘ నేతలు పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రారంభంగా ధన్వంతరి స్వామికి పూలమా లలు వేసి, జ్యోతి ప్రజ్వలనం చేయడం జరిగింది. అనంతరం నందిగామ పరిధిలో సేవలంది స్తున్న 20 మంది ఆర్.ఎం.పి వైద్యులను ఘనంగా సన్మానించారు.ఈ వేడుకలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు, కుటుంబ నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత వైభవోపేతంగా మార్చారు.

# నందిగామ పదో వార్డులో శానిటేషన్, నీటి పైపులైన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ పట్టణ ప్రభుత్వ విప్ మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు, నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో శానిటేషన్ కార్యకలా పాలు మరియు మంచినీటి పైపులైన్ మరమ్మత్తు పనులు చేపట్టారు.ఈ పనులను మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి స్వయంగా ద్విచక్ర వాహనంపై పర్యటించి పరిశీలించారు. పనుల పురోగతి, పనితీరు, ప్రజలకు కలిగే లాభాలను ఆమె సమీక్షించారు. తద్వారా ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపాలిటీ కృషి చేస్తోందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్య భద్రతే ప్రథమ ప్రాధాన్యత. శానిటేషన్, త్రాగు నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు వినియోగదారులకు నిరంతరం అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాం," అని తెలిపారు.పరిశీలనలో మున్సిపల్ అధికారులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు కూడా పాల్గొన్నారు.

# ప్రజాహితమే జర్నలిజం లక్ష్యం

## - సాంకేతిక పరిజ్ఞానంతో విలేఖరులు రాణించాలి





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**రాయదుర్గం, అనంతపురం జిల్లా ప్రజల సమస్యలపై స్పందిస్తూ, సమాజ అభ్యున్న తికి దోహదపడే వార్తలపై దృష్టి సారించాలని సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ అన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం లో జరుగు రెండు రోజుల పునశ్చరణ తరగతులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులు నిబద్ధతతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ను ఉపయోగించి తమ వృత్తిలో నైపుణ్యం సాధించాలని సూచించారు.

# వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం పూజలు



**చౌడేపల్లి అక్టోబర్ 17 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారి కి అభయాంజనేయ స్వామికి ఉదయమే ఆలయ అర్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం అనంతరం విశేష అలంకరణ నిర్వహించారు. మదనపల్లి, పుంగనూరు, కలికిరి, చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# పోలీసుల తీరు చట్ట విరుద్ధం



**కాకినాడ జిల్లా అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)**
సాక్షి కార్యాలయానికి పోలీసుల రావడం చట్ట విరుద్ధమైన చర్యని పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. నెల్లూరులో సాక్షి కార్యాలయానికి పోలీసులు వచ్చి ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డికి నోటీసులు ఇవ్వడం, ఇబ్బందికర పరిస్తితిని సృష్టించడం, అక్రమ కేసులు బనాయించడంపై కొత్తపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం మండల పాత్రికేయులు ఆందోళన నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ మురలీకృష్ణ కి వింత పత్రాన్ని అందించారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పాత్రికేయులపై అక్రమ కేసును బలయించడం, ఇబ్బంది పెట్టడం అనేది పత్రికా స్వేచ్ఛను ఇబ్బంది పెట్టినట్టే అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎం వీర వెంకటరమణ, సూర్యనారాయణ మూర్తి, సిహెచ్ సతీష్, ఎం రవి, ఎం చక్రధర్ రావు, ఏ గంగా, కే సతీష్, జీ కిరణ్, జయ రాంబాబు, గోవిందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు ఆప్యాయ అభిమానం..

## ఆదర్శంగా నిలిచిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 17: (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ పట్టణ పర్యటనలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తన మానవీయతతో ప్రజల మనసులు గెలుచుకున్నారు. ముఖ్యంగా చిరు వ్యాపారుల పట్ల ఆమె చూపిన ఆప్యాయత స్థానికంగా ప్రశంసల పుటలు తెచ్చింది. పట్టణంలోని మెయిన్ సెంటర్ వద్ద ఉసిరికాయలు అమ్ముకుంటున్న ఒక చిన్న వ్యాపారిని గమనించిన ఎమ్మెల్యే, స్వయంగా అతని వద్దకు వెళ్లి, "రోజువారీ వ్యాపారం ఎలా సాగుతోంది?", "లాభాలు ఎలా ఉన్నాయి?", "ఎటువంటి సవాళ్లు ఎదురవుతున్నాయి?" అంటూ సానుభూతితో మాట్లాడారు.వాటితోపాటు ఉసిరికాయలు కూడా కొనుగోలు చేస్తూ, చిన్న వ్యాపారుల ప్రోత్సాహానికి ప్రతీకగా నిలిచారు. ఆమె ఆత్మీయతకు ఆకర్షితులైన స్థానికులు, "ఇంత దగ్గరగా మాతో మమేకమయ్యే నాయకురాలు నాదొక గౌరవం" అంటూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలు, పలువురు చిరు వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలతో కలిసిమెలిసి ముందుకు సాగే నేతగా తంగిరాల సౌమ్య ప్రజల్లో విశ్వాసం కలిగిస్తున్నారని నందిగామ వాసులు అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

### రాష్ట్ర బంద్ విజయవంతం చేయండి

### నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 18ప్రజా రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంబిసి 42 శాతం రిజర్వేషన్ కొరకై తెలంగాణ బంద్ పిలుపు నివ్వడం జరిగింది.కావున పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క బీసీ నాయకులు,వివిధ కులాల సంఘపెద్దలు, వ్యాపారవేత్తలుకాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలని,లినారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు అని బిసి 42శతం రిజర్వేషన్ కోసం అన్ని విధాలుగా పోరాడుతాం రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్లు విషయంలో అందరం ఏకం కావలిఅవశ్యకత ఎంతైనా ఉందని.పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ 42శాతం రిజర్వేషన్ కోసం ఎనలేని కృషి చేస్తున్నారు.బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరారు.బీసీ రిజర్వేషన్ల అంశం మీద కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,వెనక్కి తగ్గేది లేదంటూ ఆయన స్పష్టం చేశారు.42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు పోవాలనే తపన ఉందని హైకోర్టుతో పోరాడుతామని ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరూ ఇట్టి బందుకు సంపూర్ణ మద్దతుకు సహకరించాలని ఎమ్మెల్యే తెలియజేశారు.

# వీరులపాడు మండలం, జయంతి గ్రామం లో వివాహ వేడుకలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు అక్టోబర్17 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం నాడు వీరులపాడు మండలం జయంతి గ్రామంలో జరిగిన కోటేరు సంజీవరెడ్డి కుమారుని వివాహ వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఆమె, శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి మార్ఘుగా పాల్గొన్న ఆమె, వధూవరుల భవిష్యత్తు ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# నేటి రాష్ట్ర బందును విజయవంతం చేయాలి .

## యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్



**యాలాల అక్టోబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ. సీ. లకు 42%రిజర్వేషన్ కల్పించాలని బీ. సీ. సంఘాలు చేస్తున్న తెలంగాణ బందు కు బీ. సీ. బంధువులు అందరూ సహకరించాలని యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా బీ. సీ. జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ బందు కు సంపూర్ణ మద్దత్తు ఇస్తున్నట్లు సిద్రాల శ్రీనివాస్ తెలిపారు. బీ. సీ. రిజర్వేషన్ సాధనకోసం తాండూర్ బందు కు అందరూ సహకరించాలని మరియు మన ఆవేదనను ప్రభుత్వానికి తెలియ తెలియజేయాలని అందరూ బీ. సీ. బంధువులు మన రిజర్వేషన్ సాధనకు సహకారం అందించాలని అందరూ సహకరించాలని ఐక్యంగా మనం మనందరం సాధించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చారాలలో అట్టహాసంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు

## ప్రారంభించిన గువ్వల రమేష్ రెడ్డి





**చౌడేపల్లి అక్టోబర్ 17 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఉన్నత పాఠశాలలో శుక్రవారం డివిజనల్ స్థాయి 69వ ఎస్ జి ఎఫ్ ఐ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి కబడ్డీలో తొలి కూత విన్నారు. పలమనేరు డివిజన్లో 10 మండలాలకు చెందిన 44 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. అండర్ 17 ,అండర్ 14 బాలురు బాలికలు జట్లు పాల్గొని హొరాహొరీగా పోటీలు నిర్వహించారు. వీటితోపాటు జిల్లా జట్టుకు డివిజనల్ స్థాయి కబడ్డీ ఆటగాళ్లను ఎంపిక చేసే కార్యక్రమాలు సైతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి, విజయభాస్కర్ రెడ్డి, బాబు నాయుడు ,పవన్ కుమార్ ,అర్జున్ రాయల్, వెంకటరమణ ,ముని వెంకటప్ప, పాఠశాల ఉపాధ్యాయులు, ఆయా పీడీలు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల్లో విజేతలు వీరే...




**చౌడేపల్లి అక్టోబర్ 17 రిపబ్లిక్ న్యూస్**
మండల కేంద్రమైన చారాలలో శుక్రవారం నిర్వహించిన అండర్ 17 అండర్ 14 డివిజనల్ స్థాయి కబడ్డీ పోటీలలో పలువురు విజేతలుగా నిలిచారు. వారి వివరాలు అండర్ 17 బాలికలు చౌడేపల్లి మండల విద్యార్థులు గెలుపొందగా వీకోట మండలం రన్నర్స్ గా నిలచారు బాలుర విభాగంలో సదుం రెండవ స్థానంలో చౌడేపల్లి అండర్ 17బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో పలమనేరు ద్వితీయ స్థానంలో గంగవరం అండర్ 14 విభాగంలో బాలురు పలమనేరు విన్నర్స్ వీకోట నిలిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పాల్గొని క్రీడాకారులు అందరికీ రుచికరమైన భోజన వసతి కల్పించారు మంచినీటి వసతి ఏర్పాటు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక గ్రామ పెద్దలు బాబు నాయుడు విశ్రాంత పీడీ రామచంద్ర చాలా పాఠశాల పిడి రాజేంద్ర ,మండల కోఆర్డినేటర్ వెంకటేష్ ,శశి, నూర్, అజయ్ ,డివిజన్లో ఉన్నటువంటి అన్ని పాఠశాలల పీడీలు, పీఈటీలు ఉపాధ్యాయులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.


# సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి అనాగరికం




**చౌడేపల్లి అక్టోబర్ 17 రిపబ్లిక్ న్యూస్**
సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి అనాగరికమని ఎంఆర్పిఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకుడు పగడాల గోవిందు, నియోజకవర్గ నాయకుడు నరసింహులు అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో జస్టిస్ డిఆర్ గగోయ్ పై జరిగిన దాడికి యావత్ భారతదేశం తలదించుకునేలా ఉందన్నారు. విదేశీ ఉగ్రవాదులు మన దేశంలోనే దొంగచాటుగా చొరబాటు చేసే వందలాది మందిని చంపుతున్నారని ఈ దేశంలో నాలుగు శాతం ఉన్న కొంతమంది మత ఉగ్రవాదులు ఈ దేశ రాష్ట్ర అతిని ఒకవైపు అవమానిస్తూ మరోవైపు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీహార్ పై చెప్పులు విసురుతున్నారని విదేశీ ఉగ్రవాదులకు ఈ దేశంలో ఉన్న మత ఉగ్రవాదులకు తేడా లేదని అన్నారు ఇలాంటి సంఘటనలో దేశంలో ఉన్న ప్రజల పక్షాన ఎమ్మార్పీఎస్ నిలబడి పోరాటం చేస్తామని తెలియజేశారు అనంతరం తాసిల్దార్ పార్వతికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్, రెడ్డప్ప, మల్లికార్జున ,సుబ్రహ్మణ్యం, చిన్న సుబ్రహ్మణ్యం, రవి, నాగరాజా, గంగాధర, నరసింహులు ,ధనంజయ, రెడ్డప్ప, హరి ,నరసింహులు, రామయ్య, శంకర, నరేష్, మురళి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం





**చౌడేపల్లి అక్టోబర్ 17 రిపబ్లిక్ న్యూస్** మండల కేంద్రమైన చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు అధికారులు ప్రసంగించారు. ఎంపీడీవో లీలా మాధవి, ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరిలు ప్రసంగిస్తూ బాలికల సాధికారత వారి శక్తి లింగ సమానత్వము ఫోక్సో చట్టం గురించి వివరించారు. అనంతరం ఉపాధ్యాయుల సమక్షంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఎంఈఓ లు తిరుమలమ్మ, కేశవరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సులోచన, రాధమ్మ మండలంలోని అధికారులు, బాలికలు పాల్గొన్నారు.

# జిల్లాలోని పెట్రోల్‌బంకులలో మౌలిక వసతులు కల్పించాలి

## వినియోగదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు

## మెదక్ పట్టణంలో పెట్రోల్ బంకులు తనిఖీ చేసిన జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ జిల్లా వ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల సౌకర్యార్థం అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పెట్రోల్ బంకుల్లో వసతులు తదితర వివరాలపై ఆయన శుక్రవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో ఉన్న యజ్ఞయ్య భారత్ పెట్రోలియం బంకును అదనపు పౌరసరఫరాల అధికారి నిసార్, అధికారి నాగరాజుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకులో ఉన్న స్టాకు, పెట్రోల్, డీజిల్ వివరాలను పరిశీలించారు. అలాగే పెట్రోల్ బంకులో యూపీఐ సేవలు అందుబాటులో లేకపోవడంతో వెంటనే వినియోగదారుల సౌకర్యార్థం యూపీఐ, స్వైప్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అక్కడ ఉన్న మేనేజర్, సిబ్బందిని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులలో మూత్రశాలలు, తాగునీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం సూచించారు. ఈ విషయంలో అన్ని పెట్రోల్ బంకులను తనిఖీ చేయనున్నట్లు ఏమైనా ఇబ్బందులు ఉంటే జరిమానాలు విధించడంతో పాటు సీజ్ చేస్తామని ఈ విషయంలో పెట్రోల్ బంకుల యాజమాన్యాలు వెంటనే అన్ని బంకులలో మౌలిక వసతులు కల్పించాలని నిత్యానందం తెలిపారు. వినియోగదారుల నుంచి పెట్రోల్, డీజిల్ విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటించడంతో పాటు వారితో మర్యాదగా ప్రవర్తించాల్సిందిగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ అధికారి నిసార్, అధికారి నాగరాజు తదితరులు ఉన్నారు.

# పిల్లికోటల్ గ్రామం లో కమ్యూనిటీ భవనం

# మరియు వైకుంట దామం కి స్థలం కేటాయించాలి.

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 ( రిపబ్లిక్ న్యూస్ )**
మెదక్ పట్టణ మునిసిపల్ పరిధిలోని 12వ వార్డు పిల్లికోటల్ గ్రామం లో కమ్యూనిటీ భవనం మరియు వైకుంట దామం కి స్థల కేటాయింపు, చేయాలని శుక్రవారం రోజు నా స్థానిక ఎమ్మెల్యే, మరియు మెదక్ ఎం.ఆర్.ఓ., కు ఫిర్యాదు చేయడం జరిగింది.ప్రస్తుతం సర్వే నెంబర్ 1089,1090,లో గల్ల నెంబర్ లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని మెదక్ పట్టణ పరిధిలోని 12వ వార్డులోని పిల్లికోటల్ గ్రామం గత 40 సంవత్సరాలుగా చిట్యాల గ్రామ పంచాయతీ పరిదిలో ఉండేది. గత సంవత్సరాలుగా ప్రస్తుతం మేము మున్సిపాలిటీ పరిదిలోకి మారడం జరిగినది. కానీ ఆ యొక్క గ్రాములో ఒక కమ్యూనిటీ భవనం మరియు -వైకుంఠధామం కావాలనీ అధికారుల చుట్టూ తిరిగాము. కానీ మా గ్రామ పరిదిలో ఇటీవల కాలంలో మెదక్ పట్టణం లోని నవపేట కుర్మ సంఘ జిల్లా భవనం కోసం స్థానిక మెదక్ తహశీల్దారు స్థలం కేటాయించారు. ఈ కుర్మ సంఘానికి కేటాయించినటువంటి భూమి ని తక్షణమే రద్దుచేసి గతంలో మాకు హామీ ఇచ్చినట్టుగా కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ విషయం మా యొక్క గ్రామ ప్రజల మనోభావాలను కించపరిచేవిధంగా ఉందని తెలియడానికి చింతిస్తున్నాం. ఎందుకనగా గత 30 సంవత్సరాలుగా మా గ్రామానికి ఒక కమ్యూనిటీ భవనం మరియు వైకుంట దామం కావాలని అందరి నాయకుల చుట్టూ తిరిగిన అది కేవలం ప్రదక్షణాల పరిమితమైంది కానీ ప్రస్తుతం త 30 సంవత్సారలుగా ఏదురు చూస్తున్న మమ్మల్ని మా గ్రామ ప్రజల కలల్ని కించపరిచే విధంగా నిర్ణయం తీస్కోవడం మా గ్రామ ప్రజలను తీవ్ర కలవరపెడుతుంది. ఇప్పడి వరకు మా గ్రామ పరిదిలోని సుమారు 200 ల ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం డబుల్ బెడ్రూం, మరియు ప్రభుత్వ ఎం.సి.ఎచ్. మరియు మెడికల్ కోసం కేటాయించారు. అయిన మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, కానీ అప్పటివరకు మా యొక్క గ్రామ అభివృద్ధి అవసరాల కోసం ఒక గుంట స్థలం కూడా కేటాయించలేదు. అందువలన మా యొక్క గ్రామ ప్రజల మనోభావాలని పర్యవేక్షణలోకి తీస్కొని మా గ్రామంలో కమ్యూనిటీభవనం, వైకుంటాదామంనికి స్థల సేకరణ చేసి మా గ్రామ అభివృద్ధికి తోడ్పడతారని ఆశిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా నాయకులు అస్త్ర గళ్ళ బాలరాజ్ ఈ శ్రీనివాస్ నాగరాజు రాజు రమేష్ ప్రభాకర్ నర్సింలు ప్రవీణ్ శేఖర్ రాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు దీపావాలి వేడుకలు




**రాయికల్ పట్టణం, అక్టోబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందివిద్యార్థినీవిద్యార్థులు అందరూ ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు.విద్యార్థినీవిద్యార్థులు అందరూ దీపావాలి ఆకృతిలో కూర్చొని చూపరులను ఆకట్టుకున్నారు.
పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ దీపావళి అంటే 'దీపాల వరుస' అని అర్థం. ఇది వెలుగుల పండుగ. ఈ పండుగ చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుంది. పౌరాణిక కథనాల ప్రకారం, 14 సంవత్సరాల వనవాసం తర్వాత శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చినందుకు ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికారు. దీనిని శ్రేయస్సు మరియు సంపద దేవత అయిన లక్ష్మీ దేవికి గౌరవంగా కూడా జరుపుకుంటారు. దీపావళికి ముందు, ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని, రంగురంగుల లైట్లతో మరియు రంగోలిలతో అలంకరిస్తారు. ఈ పండుగ సమయంలో ప్రజలు కొత్త బట్టలు ధరించి, స్వీట్లు పంచుకుంటారు. పండుగ ప్రధాన రోజున, కుటుంబాలు కలిసి లక్ష్మీ దేవిని పూజిస్తారు. సంతోషాన్ని మరియు ఐక్యతను పెంచడానికి బాణసంచా కాలుస్తారు మరియు బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు అని తెలుపడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్,రంజిత్, అప్సర్,షారు,సంజన,ఇందుజా, రజిత మమత, సాయి హర్ష ,మంజుల ,స్రవంతి కవిత,నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధుల ద్వారా ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు

## నీటి సమస్యను పరిష్కరించిన ఎంపీ అంబిక







**అనంతపురం ఎడ్యుకేషన్, అక్టోబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంపీ నిధుల ద్వారా ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుతో అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ నీటి సమస్యను పరిష్కరించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎంపీ నిధుల ద్వారా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దాదాపు 1,500 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలకు తాగునీటి సౌకర్యం అత్యవసరమని తెలుసుకున్న తర్వాత, తన ఎంపీ నిధుల ద్వారా రూ.5 లక్షలు కేటాయించి ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. ఇకపై విద్యార్థులు నీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తక్షణమే పూర్తి చేశామన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా పేద విద్యార్థులకు ఉచిత భోజనంతో పాటు మంచినీటి సదుపాయం కల్పించడం ద్వారా వారి ఆరోగ్యం బాగుండి, చదువులో మరింత ముందుకు సాగడానికి ఇది ఉపయోగపడుతుందని అన్నారు. “ప్రతి విద్యార్థి హార్డ్ వర్క్‌తో పాటు స్మార్ట్ వర్క్ నేర్చుకోవాలి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ చెబుతున్నట్లుగా తెలివిగా పని చేయడం ద్వారానే విజయాన్ని సాధించవచ్చు” అన్నారు. అలాగే యువ గళం పాదయాత్ర ద్వారా మంత్రి నారా లోకేష్ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రానికి, దేశానికి అనేక పెట్టుబడులు రాబట్టి, ఉపాధ్యాయ నియామక ప్రక్రియను పూర్తి చేసి, నిరుద్యోగత తగ్గించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. “భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశం కోసం ‘ఆపరేషన్ సింధూర్’ ద్వారా ప్రజలందరిలో ధైర్యం నింపారు. మనమందరం ఆ స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలి,” అని అన్నారు. మొక్క జీవితం లాగానే మనిషి జీవితమూ ఇతరులకు ఉపయోగపడేలా ఉండాలని, మొక్క నీడ, గాలి, ఆహారం అందించి చివరికి నేలలో కలిసిపోయినట్టే మనిషి కూడా తన జీవితాన్ని సమాజానికి అంకితం చేయాలని తెలిపారు. విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా డిఈఓ ప్రసాద్ బాబు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు, నీరు, మౌలిక వసతులను కల్పించినందుకు ఎంపీ అంబిక లక్ష్మీనారాయణని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మీదేవి, పాఠశాల హెడ్మాస్టర్ బాలకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు నారాయణస్వామి, ఆంజనేయులు, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.